RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 126 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై గందరగోళం

### స్పందించిన రాజ్‌భవన్..


- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన న్యూస్ అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం
- రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు
- గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం

హైదరాబాద్

తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన న్యూస్ అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. - మిగతా3లో

## అసైన్డ్ భూములకు పట్టాలు

- సాదాబైనామా క్రమబద్ధీకరణ
- రైతులకు గుడ్‌న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్..!
- 9.89 లక్షల మందికి ప్రయోజనం..
- రైతులు సాగు చేసుకుంటున్న భూములకు రిజిస్ట్రేషన్ చేసుకునే మార్గం
- 1970ల అప్రకటిత భూమి లావాదేవీలను సక్రమం చేస్తూ, సుమారు 11 లక్షల ఎకరాల భూములకు 13-బీ ప్రొసీడింగ్స్ జారీ అయ్యే అవకాశం
- ఇది రైతులకు రుణాలు, వారసత్వం, విక్రయం, భూమి రక్షణలో సహాయపడుతుంది




హైదరాబాద్

తెలంగాణలో అసైన్డ్ భూమి అనేది ప్రభుత్వం నిరుపేదలు, భూమిలేని కుటుంబాలు, వెనుకబడిన వర్గాలకు జీవనోపాధి కోసం ఉచితంగా కేటాయించే భూమి. ఈ భూమిని కేటాయించే ప్రధాన ఉద్దేశం పేదలు వ్యవసాయం చేసుకుని జీవనోపాధి పొందడం. వీటిని ముఖ్యంగా భూమి లేని కూలీలకు, పేద రైతులకు, వితంతువులు, వికలాంగులు, ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారికి కేటాయిస్తారు. ఈ భూములను వేరే వాళ్లకు అమ్మడానికి వీలు లేదు. అయితే చాల కాలంగా ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా లేక ఇబ్బందులకు - మిగతా3లో



## రాజకీయంగా లక్ష్యం చేసుకునేందుకు సోషల్ మీడియాలో పెయిడ్ క్యాంపెయిన్

- కేంద్ర రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ
- 'మీ పరిశ్రమ పనిచేసే విధానం తరహాలోనే రాజకీయాలు కూడా పనిచేస్తాయి
- సోషల్ మీడియా పెయిడ్ క్యాంపెయిన్ జరుగుతోంది
- ఇది నన్ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకునేందుకే
- ఇథనాల్ మిశ్రమం అనేది దిగుమతికి ప్రత్యామ్నాయం. కాలుష్య రహితమైంది



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 10 మంది మావోయిస్టులు మృతి
- గరియాబాద్ ఈ30, ఎస్‌టీఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు.
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి

## మహారాష్ట్ర గవర్నర్ రాజీనామా

- గవర్నర్ పదవినుంచి వైదొలిగిన సి.పి.రాధాకృష్ణన్
- నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి రాజీనామా
- గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు
- సి.పి.రాధాకృష్ణన్‌తో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారం ప్రమాణం చేయించే అవకాశం



## జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు.. అమలు చేయరు



- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైంది
- "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు
- యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి.

హైదరాబాద్

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీలను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు ఇస్తానని - మిగతా3లో



## నేపాల్ తాత్కాలిక ప్రధాని రేసులో కుల్మన్ ఘిసింగ్..

- ఎలక్ట్రికల్ ఇంజినీర్ కుల్మన్ ఘిసింగ్ ఆ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది
- జెన్ జెడ్ నిరసనకారులు ఆయన మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది.
- నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చీఫ్‌గా ఉన్న ఆయన నేపాల్ తాత్కాలిక ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తారని ఊహాగానాలు
- వాస్తవానికి ఆపద్ధర్మ ప్రధాని రేసులో కాఠ్మాండు మేయర్ బాలెన్ షా, మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి ఉన్నారు

## మేడారం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన.
- మేడారం అభివృద్ధికి రూ.150కోట్లు కేటాయించింది కాంగ్రెస్ సర్కార్
- జాతరకు ముందే అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు
- ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, జంపన్న వాగుపై చెక్ డ్యామ్‌తో సహా పలు అభివృద్ధి పనులపై సమీక్ష



వరంగల్/హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 13వ తేదీన మేడారంలో పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా మేడారం అభివృద్ధి పనులపై సమీక్ష చేయనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. 2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మేడారం అభివృద్ధికి రూ.150కోట్లు కేటాయించింది కాంగ్రెస్ సర్కార్. జాతరకు ముందే అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే మేడారం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. మేడారంలో సీఎం పర్యటనలో భాగంగా జరిగే సమీక్షా సమావేశంలో ఆలయ మాస్టర్ ప్లాన్‌ను ఫైనల్ చేయనున్నారు. గద్దెల వద్ద నూతన నిర్మాణాలు, రోడ్ల విస్తరణ, భక్తులకు ఇబ్బంది లేకుండా ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, జంపన్న వాగుపై చెక్ డ్యామ్‌తో సహా పలు అభివృద్ధి పనులపై సమీక్ష చేసి సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు ఇవ్వనున్నారు.



## నకిలీ మందులు.. 12 రాష్ట్రాలకు సరఫరా!

- ఆగ్రాలోని డ్రగ్ డిపార్ట్‌మెంట్, స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లు సంయుక్తంగా నకిలీ మందుల వ్యాపారాన్ని ఛేదించాయి.
- హే మా మెడికో, బన్సాల్ మెడికల్ ఏజెన్సీలపై దాడి
- కోటి లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన డైరెక్టర్ అరెస్ట్
- పుదుచ్చేరిలోని అక్రమ కర్మాగారాల నుండి 12 రాష్ట్రాలకు ఈ నకిలీ మందులు సరఫరా

## రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**
**కౌడిపల్లిలో రైతులకు మద్దతుగా ధర్నా..**



**కౌడిపల్లి /కొల్చారం,సెప్టెంబర్11(సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండల కేంద్రంలో కౌడిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ 50ఎంవీఏ బూస్టర్ ను అక్రమంగా సదాశివపేట్ కు మార్చి.. దానికి బదులుగా 10/16 ఎంవీఏని పెట్టడం వలన కౌడిపల్లి,కుల్చారం,చిలప్ చేడ్ మండలాలలో లోవోల్టేజ్ సమస్యతో రైతుల పంటలు ఎండిపోతుండడం పంపుసెట్లు పాడవడం, రాత్రి రెండు గంటల తర్వాత త్రీఫేస్ కరెంటును ఇవ్వడంవలన రైతులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.రైతులకు మద్దతుగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే సునితారెడ్డి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు,కౌడిపల్లి విద్యుత్ అధికారులు ఏ.డీ. రమణారెడ్డి, ఏఈ.శరత్ కుమార్,ఎమ్మెల్యే వద్దకు చేరుకుని సదాశివపేట నుండి బూస్టర్ ను వారం రోజుల వ్యవధిలో తిరిగి కౌడిపల్లి సబ్ స్టేషన్ లో అమరుస్తామని హామీ ఇచ్చారు.అనంతరం రైతులు,ఎమ్మెల్యే సునితా రెడ్డి ఇచ్చిన మేమురండాన్ని తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మంచి చేయకపోయినా 24గంటల నాణ్యమైన కరెంటును అందిస్తామని, కళ్ళ బొల్లి మాటలు చెప్పి .పూర్తిగా ఇవ్వకుండా రైతులకు ఇబ్బంది కలిగిస్తున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ఉచిత నాణ్యమైన కరంటును సరఫరా చేయాలని,జీలుగ విత్తనాలు అడుగు మందు,రైతులకు సరిపడ యూరియా బస్తాలను ఇవ్వాలని చెప్పారు.గ్రామాల్లో పారిశుధ్యం లోపించి డెంగ్యూ,మలేరియా,తయిఫాయిడ్ లాంటి విషజ్వరాలు ప్రజ్వరిల్లు తున్నాయన్నారు.జిల్లా కలెక్టరు నిధులు మంజూరులో అలసత్వం చూపుతున్నారన్నారు.రైతుల పక్షాన ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె అన్నారు,ఈ కార్యక్రమంలో రైతులతో పాటు మూడు మండలాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మురికికూపంలో వినాయకుడి విగ్రహాలు



**హైదరాబాద్ :** అత్యంత వైభవంగా హైదరాబాద్‌లో గణపతి శోభా యాత్ర, లక్షలాదిగా గణేష్ విగ్రహాల నిమజ్జనం ఈనెల 6వ తేది ముగిసింది. హుస్సేన్ సాగర్‌లోకి భారీ గణనాథుల విగ్రహాలు, ప్రతీ ఇంట్లో పూజించిన చిన్న విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తెచ్చి గంగమ్మ ఒడికి సాగనంపారు. ఇక్కడి వరకూ అంతా బాగానే ఉంది. కానీ తాజాగా హుస్సేన్ సాగర తీరంలో ముక్కలుగా , చెత్తకుప్పలో పడిఉన్న గణపతి విగ్రహాలు కలచివేస్తున్నాయి. 11రోజులపాటు నిష్టగా వినాయకుడిని పూజించి, స్వామికి చిన్న లోటు జరగకుండా నైవేధ్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఇప్పుడు హుస్సేన్ సాగరతీరంలో వినాయకుడి విగ్రహాలు మురికి కూపంలో పడి ఉన్నాయి. చుట్టూ చెత్త, డప్పింగ్ యార్డ్ ను తలపించేలా, వ్యర్థాల మధ్య గణపతి విగ్రహాలు విసిరివేసినట్లుగా పడివున్నాయి. ఇన్నాళ్లు పూజించి నిమజ్జనం తరువాత గణపతికి తీరని అవమానం చేస్తున్నామా అనే వాదనలకు బలం చేకూరుతుంది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా లక్షా నలభైవేల మండపాలు ఏర్పాటు చేశారు. వినూత్నంగా విగ్రహాలు, ఎత్తైన విగ్రహాలు, అందమైన ఆకృతిలో గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారు. కానీ దాదాపు ఎక్కవశాతం మండపాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలే. ఇప్పుడు అవే విగ్రహాలు నిమజ్జనం తరువాత ముక్కలుగా హుస్సేన్ సాగర్ ఒడ్డున పడిఉన్నాయి. చెత్త కుప్పలో ఇష్టదైవాన్ని విసిరేసినట్లుగా పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. మన వీధిలో, కాలనీలో భక్తిశ్రద్ధలతో మొక్కిన గణపతికి ఇప్పుడు ఈ దుస్థితేంటనే ప్రశ్నలు ఆలోచింపజేస్తున్నా యి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిలో కరగవు, వాటివల్ల సాగర్ లో కాలుష్యం తప్పదు. ఇవన్నీ తెలిసినా , మీడి?యా ద్వారా విపరీతంగా ప్రచారం చేస్తున్నా, మార్పు మాత్రం అంతంత మాత్రమే. ఫలితం ఇదిగో ఇలా బొజ్జగణపతికి భక్తి రూపంలో మనం చేస్తున్నది తీరని పాపం కాదా..? పవిత్రంగా పూజించి ఇలా అపవిత్రంగా విసిరేస్తామా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మట్టి విగ్రహలు ప్రతీ మండపంలో ఏర్పాటు చేస్తే, ప్రతీ ఇంట్లో మట్టి విగ్రహాలను మాత్రమే పూజిస్తే.. గణేష్ నిమజ్జనం తరువాత హుస్సేన్ సాగర తీరాన ఈ హృదయవిదారక దృశ్యాలు ఉండవు. దేవ దేవుడికి అవమానం జరగదు. మట్టి విగ్రహాలు సాగర్ లో నిమజ్జనం చేసిన కొద్దిసేపటికే కరిగిపోతాయి. కొత్త మట్టి సాగర్ గర్భంలోకి చేరుతుంది. కొత్త మట్టితో నీటి శుద్ధి జరుగుతుంది. భరించలేని కంపుతో హుస్సేన్ సాగర్ వద్ద సందర్శకులు ఇబ్బందులు పడే పరిస్థితులను దూరం చేయవచ్చు. ఇలా అన్నీ తెలిసినా, ఆచరణలో మాత్రం లైట్ తీసుకోవడం వల్ల కెమికల్ కలగలసిన విగ్రహాలతో నీటి కాలుష్యం ప్రతీ ఏడా?ది పెరిగిపోతోంది.విగ్రహాలు అందంగా ఉంటే సరిపోతుందా, నిమజ్జనం తరువాత ఆ విగ్రహాల దుస్థితి ఏళ్లతరబడి చూస్తున్నాం కానీ మార్పు కోసం ప్రయత్నం చేయడంలో అదే నిర్లక్ష్యం కొనసాగిస్తున్నాం. జై బోలో గణేష్ మహరాజ్ కి అంటూ గొంతెత్తి నినదిస్తున్నాం కానీ నిమజ్జనం తరువాత నీకు అవమానం జరగదు వినాయకా అని చెప్పలేకపోతున్నాం. ఇలాంటి దృష్యాలు చూసినప్పుడైనా, మన ఇంటి వినాయకుడికి మురికి కూపంలో జరుగుతున్న అవమానం యాదికి రావాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ప్రతీ ఒక్కరూ వినాయకుడి జై కొట్టేలా వచ్చే ఏడాదైనా మార్పు తేవాలని బొజ్జగణపయ్యను వేడుకుందాం.

# వ్యాపారస్థుల కబంధ హస్తాల్లో ప్రకృతి సంపద

**ఉద్యోగంతో సంతృప్తి పడకుండా అవినీతికి చేతులు చాచడమేంటి..**
**అత్యాశకు వెళ్ళి అక్రమాలకు పాల్పడుతున్న నాయకులు,పాలకులు.!**
**దోపిడీ వ్యవస్థ తప్ప మరొకటి లేదు..**
**భవిష్యత్తు తరాలకు భూములు కొంటే ఎలా..**
**నేపాల్ కు పట్టిన గతే భవిష్యత్తులో మనకు పడుతుంది..**
**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు**




**షాద్ నగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** సాగు భూమి పూర్తిగా వ్యాపారస్తుల పరమైపోయిందని,పేదల అవసరాలను సాకుగా తీసుకొని నేడు చాలామంది రియల్ వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు మండిపడ్డారు.నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..భూదాన్ వ్యవహారం రియల్ ఎస్టేట్ అక్రమాలపై గురువారం ఆయన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆచార్య వినోబాభావే భూదాన ఉద్యమంలో పేదలకు పదివేల ఎకరాలు దారా దత్తం చేశాడని గుర్తు చేశారు.అలాంటి భూములను నేడు చాలా మంది రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో ఎన్నో భూములు అధికారుల పాలకుల దాహంతో మాయమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ పాలనలో ధరణిని సాకుగా చూపి వేల ఎకరాలు అన్యాక్రాంతమైయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి భూమిని ఇంటి స్థలంగా మార్చితే పచ్చని నేలల్లో పంటలు ఎలా పండుతాయని బక్కని ప్రశ్నించారు.లక్ష్యం కోసం ఏర్పాటుచేసిన భూదాన ఉద్యమ భూములు,అసైన్డ్ భూములు,ఇతరత్రా ప్రజా భూముల విషయంలో కూడా అధికారులు పాలకులు నాయకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో వాటి రూపురేఖలు మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తారని మండిపడ్డారు. బతకడానికి డబ్బులు సంపాదించుకుంటే చాలని వందల,వేల ఎకరాలు సంపాదించి ప్రభుత్వ నిబంధనలకు పర్యావరణానికి విరుద్ధంగా వ్యవహరించవద్దని బక్కని నరసింహులు కోరారు. అడ్డగోలు సంపాదన మోజులో పడి భవిష్యత్తు తరాలను నాశనం చేయొద్దని ఆయన కోరారు. సంపాదనకు హద్దు లేకుండా చేసుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అగరగామిగా ఉండాలని ప్రయత్నిస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తూ పచ్చని నేలల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న పాపం ఊరికే పోదని ప్రకృతి అనేది ఒకటి ఉంటుందని అన్నారు.మన కుటుంబాలకు అవసరమైనంత మాత్రమే సంపాదించడం ధర్మం అని కొంతకన్నా ఎక్కువ సంపాదిస్తే అది అధర్మమవుతుందని, దానివల్ల వినాశనం తప్పదని బక్కని నరసింహులు ఆధ్యాత్మిక ధోరణితో హెచ్చరించారు.ఇలాగే ఉంటే నేపాల్ కు పట్టిన గతే మన రాష్ట్రానికి పట్టిన ఆశ్చర్యపోనవసరం లేదని అన్నారు. భవిష్యత్తులో భూమిలేని నిరుపేదలే ఎదురు తిరిగే అవకాశాలు లేకపోలేదని ప్రజాస్వామ్యంలో ప్రకంపనలు రాక తప్పవని నేపాల్,శ్రీలంక పాకిస్తాన్ లాంటి దేశాలు ఏమయ్యాయో గ్రహించాలని హితవు పలికారు.ప్రకృతి సంపద ఎప్పటికీ మానవుడి పరం కాలేదని వినాశకాలే విపరీత బుద్ధి అని ఈ సందర్భంగా బక్కని చెప్పుకొచ్చారు.ఈ మీడియా సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అనుమారీ వెంకటయ్య సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# సమ్మిళిత వృద్ధి,జీవనోపాధి ఉత్పత్తిపై ఎన్ఐఆర్డీలో వర్క్ షాపు





**రాజేంద్రనగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)**యువతకు జీవనోపాధిపై ఆశలు కలిగిస్తూ నైపుణ్యాన్ని పెంపొందించేలా చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామీణ చైర్ శంకరన్,చైర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్ ఎన్ఐ ఆర్డీపీ ఆర్,సీఈడీఎఫ్ఐ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ పార్థ ప్రతిమ్ సాహులు అన్నారు. గురువారం ఎన్ఐఆర్డీపీఆర్ క్యాంపస్‌లోని ఎస్కే రౌ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన వర్క్‌షాపు ప్రారంభ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డిమాండ్–సైడ్ స్కిల్లింగ్ అవసరాలను నిజమైన ఆర్థిక అవకాశాలతో సమలేఖనం చేయడం,స్కేలబుల్ స్కిల్లింగ్ మోడల్ లకు ఆర్థిక,సంస్థాగత మద్దతును సమలేఖనం చేయడం,యాక్సెస్, సామర్థ్య అంతరాలను తగ్గించ డానికి సాంకేతికత ఆవిష్కరణలను ఉపయోగించ డం,జీవనోపాధి అభివృద్ధికి సమ్మిళిత,స్థిరమైన విధానాలను ప్రోత్సహించడం ఈ వర్క్‌షాప్ లక్ష్యమన్నారు. భారత ప్రభుత్వ కార్మిక అండ్ ఉపాధి మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి సుమితా దావ్రా మాట్లాడుతూ...ఇన్స్టిట్యూట్‌లో వర్క్‌షాప్‌ను నిర్వహించడంలో మద్దతు ఇచ్చినందుకు డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్ర కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా నైపుణ్యాన్ని పెంచాలని ఆమె అన్నారు.అనేక పథకాలు ఉన్నప్పటికీ మనం నైపుణ్యాన్ని పెంచగలమా,ప్రతిబింబించగలమా అని అడిగినప్పుడు డిజిటల్ మౌలిక సదుపాయాలు డిజిటల్ ఆర్థిక వ్యవస్థ,జ్ఞాన ఆర్థిక వ్యవస్థల సృష్టికి ప్రాముఖ్యత ఉందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐ ఈఎస్‌బీయూడీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పూనమ్ సిన్హా,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన మేనేజ్ మాజీ డైరెక్టర్ జనరల్ ఉషారాణి,అప్నా కో వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రీత్ దీప్ సింగ్,తెలంగాణ డబ్ల్యూఈహెచ్ యూబీ సీఈఓ సీతా పల్లచోళ్ల పాల్గొననున్నట్లు తెలిపారు.

# పోలీయోపై విస్తృతంగా దృష్టి పెట్టాలి..






**జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)**
పోలీయోపై అవగాహనలు విస్తృతం చేసి నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు.సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ పోలియో కార్యక్రమం అక్టోబర్ 12వ తేదీన జరగనున్న సబ్ నేషనల్ ఇమినైజేషన్ దినోత్సవంలో పోలియో కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఉప వైద్యాధికారులకు, వైద్యాధికారులకు,సూపర్వైజర్లకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారికి శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అక్టోబర్ 12వ తేదీన జరగనున్న సబ్నేషనల్ ఇమ్మైజేషన్ దినోత్సవం పోలియో కార్యక్రమంలో ఐదు ఏళ్లలోపు వయసు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు.నవజాత శిశు వులకు కూడా వేయాలని కోరారు.అక్టోబర్ 12న ఆదివారం రోజు పోలియో బూతులలో చుక్కలు వేస్తారని,13 నుంచి 15 వ తేదీ వరకు గృహ సందర్శన చేసి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.ఐదు సంవత్సరాల వయసు గల లోపల ఉన్న ప్రతి ఒక్క శిశువులకు కూడా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బందిని ఆరోగ్య కార్యకర్తలను,ఆశా కార్యకర్తలను,మహిళా గ్రూపులను భాగస్వామ్యం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంఓ డాక్టర్ మురారి,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శిభ హయత్,జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ విజయ పూర్ణిమ,డాక్టర్ గీత డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ నాగేంద్రబాబు,డాక్టర్ సుధ,ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వినోద్,డాక్టర్ రాధిక,డాక్టర్ రాకేష్,డాక్టర్ పూనమ్,డెమో శ్రీనివాసులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారానికి సిఐటియు ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ






**బ్యాలెట్ ఓటింగ్ లో స్వచ్ఛందంగా పాల్గొన్న సింగరేణి కార్మికులు..**
**సొంతింటి కల సాకారం అయ్యే వరకు సిఐటియు పోరాటం..**
**సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

**మందమర్రి,సెప్టెంబర్11(సూర్యరేఖ)** సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు సొంతిల్లు కావాలా..క్వార్టర్ కావాలా..రెండింటిలో ఏది కావాలో అభిప్రాయం కోసం నిర్వహించిన ఓటింగ్ లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.రెండు రోజుల పాటు నిర్వహించనున్న బ్యాలెట్ ఓటింగ్ లో మొదటి రోజు గురువారం మందమర్రి ఏరియాలో అన్ని గనుల్లో, డిపార్ట్ మెంట్లలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటింగ్‌లో యూనియన్ లకు అతీతంగా కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ... కార్మికులకు సొంత ఇల్లు కావాలని గత మూడు సంవత్సరాలుగా విరామం లేకుండా రాజీలేని పోరాటం చేస్తున్నామని,గత రెండు సంవత్సరాల క్రితం ఆమరణ దీక్ష చేసి యాజమాన్యం,ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, అయినప్పటికీ సింగరేణిలో గెలిచిన సంఘాలు, ప్రభుత్వం,యాజమాన్యం కానీ చొరవ చూపడం లేదని అన్నారు.సింగరేణి మూతపడిన ప్రాంతాల్లో సంస్థకు చెందిన వందల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయ్యిందని ప్రభుత్వం కార్మికేతరులకు క్వార్టర్,లను కేటాయిస్తుందని, సుమారు 13000 వేల క్వార్టర్లు ఇప్పటివరకు ఇల్లీగల్ అయ్యాయని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పటివరకు దిగిపోయిన తరవాత కార్మికుడికి సొంత ఇల్లు లేకుండా అనాథగా మిగిలిపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.సొంతింటి కల కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఓటింగ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తే యాజమాన్యంతో కుమ్మక్కైన ఏఐటీయూసి ఐఎన్టీయూసీ రెండు సంఘాలు అడ్డుకునే ప్రయత్నం చేశాయని మండిపడ్డారు. కార్మికుల సంక్షేమ కోసం కృషి చేయాల్సిన కార్మిక సంఘాలు యాజమాన్యం పంచన చేరి కార్మికులకు ద్రోహం చేయడం సరైనది కాదని సంఘాల తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సింగరేణి సంస్థకు చెందిన భూమి వేల ఎకరాల ఖాళీ స్థలాలు ఉన్నాయని, నివాసయోగ్యానికి అనుగుణంగా లేని క్వార్టర్లను తొలగించి అపార్ట్మెంట్ నిర్మించుకునేందుకు ఇవ్వాలని,లేని పక్షంలో సొంతగా ఇల్లు నిర్మాణం చేసుకుందుకు కార్మికులకు 240 గజాల స్థలం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ప్రభుత్వ సంఘంగా ఉన్న ఐఎన్టియుసి,కార్మిక గుర్తింపు సంఘం ఏఐటీయూసీ రెండు సంఘాలు రేపు జరగబోయే స్ట్రక్చర్ మీటింగ్ లో చర్చించి విధి విధానాలు రూపొందించి సొంతింటి పథకం సాధించాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో కార్మికులే బుద్ధి చెబుతారని,మీరు చేసిన వాగ్దానం మేరకు రాబోయే ఎన్నికల లోపు ప్రభుత్వం, యాజమాన్యంతో అగ్రిమెంట్ చేసి,విధి నిర్వహణ సంస్థ కమిటీ వేసి కార్మికుడు తన విధుల నుండి దిగి పోయేనాటికి సొంత ఇల్లు ఉండే విధంగా ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుల సొంతింటి కల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పోలింగ్ కార్యక్రమానికి అడుగడుగునా అడ్డంకులు ఎదురైనప్పటికీ కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలింగ్‌లో పాల్గొన్న కార్మికులకు సిఐటియు తరపున విప్లవాభి వందనాలు తెలిపారు. కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో నిరంతర పోరాటం చేస్తామని,ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో సిఐటియు చేపట్టనున్న కార్యక్రమాలకు కార్మికులు అండగా నిలవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు సాంబార్ వెంకటస్వామి,కార్యదర్శి అల్లి రాజేందర్ నాయకులు చైతన్యరెడ్డి,అన్ని ఏరియాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

# ఊరిస్తున్న పంచాయతీ ఎన్నికలు..

**పంచాయతీల్లో 19 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలన..**
**రిజర్వేషన్లు తేలేదెప్పుడు..**
**ఎన్నికలు జరిగేదెప్పుడు..**
**ఎన్నికలు ఆలస్యం అవుతున్న కొద్దీ కనీస అవసరాలకు నిధుల కొరత..**




**కొల్చారం,సెప్టెంబర్11(సూర్యరేఖ)**రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు రోజు రోజుకీ వెనక్కి పోతుంటే,స్థానిక సంస్థల నిర్వహణ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.రిజర్వేషన్లు తేలేదెప్పుడు,స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగేదెప్పుడు అంటూ క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు గగ్గోలు పెడుతున్నారు.స్థానిక సంస్థలన్నీ ప్రత్యేకాధికారుల పాలనలోకి వచ్చి దాదాపు ఏడాదిన్నర అవుతోంది.2024 ఫిబ్రవరి1న తెలంగాణ వ్యాప్తంగా పంచాయతీల పాలకమండళ్ల పదవీకాలం ముగిసింది.అప్పటినుంచి ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికలు,పరిషత్‌లకు ఎన్నికలు దశలు వారీగా చేపడతున్నట్లు ప్రభుత్వం వెల్లడించినా ఇంత వరకు ఎన్నికల నిర్వహణపై స్పష్టత లేదు.కోర్టు విధించిన గడువు కూడా ముగుస్తున్నా,ఇప్పట్లో ఎన్నికలు జరిగే దాఖలాలు కనిపించడం లేదు.దీంతో అసలే నిధుల సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు స్థానిక సంస్థలకు ఈ ఆలస్యం మరింత శాపంగా మారింది. పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులు జరుగక,కనీస నిర్వహణ పనులు చేపట్టలేక కాలం నెట్టుకువస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు నిత్యం అవరమయ్యే ఖర్చుల కోసం సొంత నిధులు వెచ్చిస్తున్నారు.ఈ పరిస్థితితో పంచాయతీలకు ఎన్నికలు త్వరగా జరిగి కేంద్రం నుంచి ఆర్థిక సంఘం నిధుల్లో రాష్ట్రవాటాగా రావాల్సిన నిధులను రాబట్టుకోవాల్సిన అవసరం ఉంది.ఎన్నికలు రోజు రోజుకీ ఆలస్యం కావడం వల్ల నిధులు ఇప్పట్లో విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు.పాలకవర్గాలు ఉంటే మాత్రమే వచ్చే ఆర్థిక సంఘం నిధులు ఎప్పుడో నిలిచిపోయాయి.కనీస అవసరాలు తీరకపోవడంతో పంచాయతీల్లో పాలన కుంటుపడింది.సొంత డబ్బు ఖర్చు చేయలేక ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బంది పడుతున్నారు.ప్రస్తుతం వానాకాలం సీజన్‌లో వ్యాధులు ఎక్కువగా ప్రబలే పరిస్థితి ఉంది. ఇందుకుగాను పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలకమై,వాటికి నిధుల అవసరం అవుతూ ఉంటుంది.గత ఏడాదిన్నర రోజుల నుంచి ఒక్కో కార్యదర్శి ఏడాది కాలంగా రూ.4 నుంచి రూ.6 లక్షల వరకు సొంత నిధులు ఖర్చు చేసినట్లు చెబుతున్నారు.ఇప్పటివరకు ఇందుకు సంబంధించిన నిధులు విడుదల కాలేదు.కేవలం మల్టిపుల్ వర్కర్ల వేతనాలు గ్రామ పంచాయతీల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది.మిగతా నిర్వహణ ఖర్చులు మాత్రం మంజూరు కావడం లేదు.కొత్తగా ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలు కొలువుదీరితేనే 16వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యే అవకాశం ఉంది.పంచాయతీ పాలకవర్గాలు ఉంటే నిధులు రావడం ఆలస్యమైనా సర్పంచ్‌లు ముందుగా తమ సొంత నిధులు ఖర్చు చేసి తర్వాత ప్రభుత్వం మంజూరు చేయగానే వసూలు చేసుకునే పద్ధతి ఉండేది.ఇప్పుడా పరిస్థితి లేదు.ఇంకా ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే విషయంలో ఎవరికి స్పష్టత లేదు.దీంతో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయి,ఎప్పుడు నిధులు వస్తాయనే అంశంపై తెగమదనపడుతున్నారు.

# డ్రైనేజీ సమస్యతో ప్రజల ఇక్కట్లు..



**పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. స్థానికంగా మైలార దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శకాలనీ ప్రధాన రహదారి గత వారం రోజులుగా తీవ్రమైన సమస్యను ఎదుర్కోవడంతో రహదారిపై డ్రైనేజీ నీరు నిరంతరం ప్రవహిస్తూ మురికితో నిండిపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రతిరోజూ వందలాది మంది కార్మికులు ఈ రహదారిని ఉపయోగించుకోవాల్సి వస్తుండగా,నిల్వవున్న డ్రైనేజీ నీటితో కూడిన దుర్వాసనను భరించలేక విసుగుప డుతున్నారు. పాదచారులు,ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై జారిపడే ప్రమాదం ఎక్కువవుతుండగా చిన్నపిల్లలు మహిళలు, వృద్ధులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ.. ఇప్పటికే వారం రోజులుగా రోడ్డు మీద మురికి నీరు ప్రవహిస్తోందన్నారు.ఈ దుర్వాసనతో ఇళ్లలో కూడా కూర్చోలేని పరిస్థితి నెలకొందన్నారు. వర్షాకాలం కాబట్టి ఈ నీటిలో దోమలు పెరిగి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు పలుమార్లు అధికారులకు సమస్యను తెలియజేసినప్పటికీ ఎటువంటి పరిష్కారం లభించలేదనివారు ఆరోపించారు. రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారకముందే సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తొండుపల్లి మల్లేష్ లేని లోటు బీజేపీకి తీరనిది..

**చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు,ప్రస్తుత బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు తొండుపల్లి మల్లేష్ లేని లోటు పార్టీకి తీరనిదని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.తొండుపల్లి మల్లేష్ దశదిన కర్మ సందర్భంగా రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై తొండుపల్లి మల్లేష్ పార్టీకి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.వారి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పి కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా డబ్బులు కలెక్ట్ చేసి మొత్తంగా రూ.79 వేలను వారి కుటుంబ సభ్యులకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...తొండుపల్లి మల్లేష్ పార్టీ బలోపేతానికి ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు.ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ వై.శ్రీధర్,రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,నారగూడెం మల్లారెడ్డి,ఎం. కొమురయ్య జె.రవి,బోసుపల్లి ప్రతాప్,బచగల రమేష్,కోరని సదానందం,మల్లేష్ యాదవ్,సందీప్ ముదిరాజ్,బండారి బాలకృష్ణ,ఈ.వేణుగోపాల్ భాస్కర్ జ్ఞానేశ్వర్,రఘుమారెడ్డి,రవి కిరణ్,స్వామి,పెంటయ్య,యాదగిరి,వనిత రెడి సరితా రెడ్డి,శశిధర్,మీసాల జంగయ్య,వెంకేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదేండ్ల కష్టార్జితం నెలపాలయ్యింది..

**ముస్తాబాద్,సెప్టెంబర్12(సూర్యరేఖ)**నిజం నిద్ర లేచేలోపే అబద్ధం ఆకాశాన్ని అందుకుంది.అన్నట్టు ఊరు కానీ ఊరు వెళ్లి సౌదీ అరేబియాలో పది సంవత్సరాలు కష్టపడి సంపాదించిన 21,500ల రియాల్ల డబ్బును అతని ఖాతాలో జమ చేసి ఆ డబ్బును తీసుకునే లోపు అతన్ని ఇండియా పంపింది.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామానికి చెందిన రాగం రాజమల్లు సౌదీ అరేబియా దేశంలో పది సంవత్సరాలు కష్టపడి పని చేసిన డబ్బును సౌదీ కంపెనీ రాజమల్లు ఖాతాలో జమచేసింది.అతని ఖాతాలో నుండి డబ్బులు తీసుకునే లోపు అతని దేశమైన ఇండియాకి పంపించింది.రాజమల్లు గల్ఫ్ జేఏసీ నాయకుడైన తోట ధర్మేందర్,ను సంప్రదించగా అతను హైదరాబాద్ బేగంపేట ప్రజాభవన్ లో సీఎం ప్రవాసి ప్రజావాణిలో మంగళవారం రేవంత్ రెడ్డి పేరిట వినతి పత్రం సమర్పించారు.ఈ డబ్బును సౌదీ బ్యాంక్ నుండి భారత్ కు బదిలీ చేయడానికి పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చానని తెలిపారు.ఈ సమస్యను భారత దౌత్య కార్యాలయం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు.రాజమల్లు డబ్బులు తిరిగివచ్చేవరకు అతనికి అండగా ఉంటామని తోట దర్మేందర్ అన్నారు.

## ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే..

**శివరాంపల్లి రైల్వే గేట్ సమస్యకు మోక్షమెప్పుడో.?**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి రైల్వే గేట్ మరమ్మతుల పేరుతో తవ్వకాలు చేసి తాత్కలికంగా రాకపోకలు నిలిపివేసి ఇప్పుడు పూర్తిగా రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.తవ్వకాలు చేయడంతో గోడ నిర్మాణం చేపట్టి ప్రారంభంలో దీన్ని తాత్కాలికం అని చెప్పి,ఇప్పుడు అది శాశ్వతంగా మార్చారని ఆయన మండిపడ్డారు.ప్రజలు గత నాలుగేళ్లుగా సమస్యపై అనేకసార్లు ఎమ్మెల్యే,కార్పొరేటర్,ఎంపీకి దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఇప్పటి వరకు పట్టించుకున్న పాపనపోలేదన్నారు.దీంతో విద్యార్థులు ప్రాణాలను ఫణంగా పెట్టి గోడలెక్కుతూ వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.చిన్నారులు,మహిళలు,వృద్ధులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ సమస్యపై స్పందించి,బస్తీవాసులకు శాశ్వత పరిష్కారం చూపించాలని అధికారులను కోరారు.ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో పెట్టుకొని తక్షణమే గేట్ కు అడ్డంగా కట్టిన గోడని తొలగించి రోడ్డుని యధావిధిగా రాకపోకలకు అనుమతివ్వాలని లేనిపక్షంలో రైల్వే గేట్ పైనుంచి ఫై ఓవర్ కానీ,అండర్ పాస్ కానీ నిర్మించి బస్తీల ప్రజలకు రావడానికి వెళ్లడానికి అంతరాయం లేకుండా చూడాలని రైల్వే అధికారులను,స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు.

## బొగ్గు పరిశ్రమల సంరక్షణ,కార్మిక హక్కుల సాధనకై దేశవ్యాప్త ఉద్యమాలు..

**జీఎం కార్యాలయం ఎదుట బిఎంఎస్ ధర్నా..**

**బిఎమ్ఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**




**మందమర్రి,సెప్టెంబర్11(సూర్యరేఖ)** దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమల పరిరక్షణ,సింగరేణి కార్మిక హక్కుల సాధన కొరకు దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తున్నామని బిఎమ్ఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు.సింగరేణి పరిశ్రమను పరిరక్షించి కార్మికుల న్యాయమైన హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్)ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఎమ్ఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ... పర్మినెంట్ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమల,సింగరేణి సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు పరిశ్రమల ప్రగతి నూతన బొగ్గు బావుల ఏర్పాటు,కార్మికుల సంక్షేమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.42,739 కోట్లు వెంటనే చెల్లించాలని, బొగ్గు ఉత్పత్తిలో 50 శాతం పర్మనెంట్ కార్మికుల ద్వారా తీయాలని డిమాండ్ చేసారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలపైన 40 శాతం వాట వెంటనే చెల్లింపు తేదీని ప్రకటించి పంపిణీ చేయాలన్నారు.దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారంగా నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో అమలు చేయాలనీ ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలని,కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలన్నారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఉండరాదని,పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కొనసాగించాలని సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికుల మెరుగైన వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ని ఏర్పాటు చేయాలని కోరారు.జాతీయ సంపదను తీయుటలో కాలుష్య నివారణ పెరుగుతున్న క్రమంలో కాలుష్య నివారణకు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, సింగరేణి ప్రతి కార్మికునికి 250 గజాల భూమి,50 లక్షల వడ్డీ లేని రుణం సొంతింటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేసారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్,కు అందజేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు కారంపూడి శ్రీనివాసరాజు,దొనికెల రమేష్,గుర్రం ప్రదీప్ కుమార్,చెట్టు వీరన్న,ఊరకొండ తిరుపతి,అచ్చ ప్రదీప్ కుమార్,మంద రజినీకాంత్, మల్యాల రాజమల్లు,సప్పిడి నరేష్,రవిసాగర్, పోతులూరి రాజేందర్,ఉగాది రాములు,శనిగారపు శ్రీనివాస్,తుపాకుల శ్రీనివాస్ మహిళా ప్రతినిధులు నల్ల సంగీత,వసంత,కమల,లక్ష్మి,కమల విజయ, మంద నాగమణి,ఆరుముళ్ళ లక్ష్మి,వేల్పుల దేవమ్మ, పుల్యాల ధనలక్ష్మి సోకాసి సత్తక్క,బొంతల రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్యాస్ సిలిండర్ల పట్టివేత..




**జల్ పల్లి,సెప్టెంబర్11(సూర్యరేఖ)**అక్రమ సిలిండర్లను నిల్వ ఉంచి చట్టవిరుద్ధంగా బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తున్న గోదాంపై మహేశ్వరం ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి తుక్కుగూడలోని కావ్య ప్లాస్టిక్, స్టీల్ హౌస్ లో పోలోడు గోవర్ధన్,మామిడిపల్లికి చెందిన రాజు కాటేదాన్ ప్రాంతానికి చెందిన అనిల్ అక్రమంగా సిలిండర్లను నిల్వచేసి అవసరమైన వారికి ఎక్కువ ధరలో విక్రయిస్తున్నారు.ఈ విషయంపై సమాచారం తెలుసుకున్న ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించి,వారి వద్ద నుంచి వివిధ పరిమాణాలకు సంబంధించిన,34 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా సిలిండర్లను విక్రయిస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అనారోగ్యంతో సామాజిక నేత పోరెడ్డి రవీందర్ రెడ్డి మృతి



మృతదేహానికి మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి నివాళులు..





**రాజేంద్రనగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అన్న సామాజిక నేత పోరెడ్డి రవీందర్ రెడ్డి(50) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఆయన భౌతికకాయాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పోరెడ్డి రవీందర్ రెడ్డి కూతురు విదేశాల్లో ఉండడంతో అంత్యక్రియలు ఆలస్యమయ్యాయి. ఉప్పర్ పల్లి స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,సామ ఇంద్రపాల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# జోధ్ పూర్ లో ఘనంగా ప్రారంభమైన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు







**జోధ్ పూర్,హైదరాబాద్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే)131వ జాతీయ సమావేశాలు రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో గురువారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యా యి.స్థానిక మహేశ్వరిభవన్ లో మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలను బోధ్ పూర్ మాజీ మహరాజ్,మాజీ రాజ్యసభ సభ్యులు గజ్ సింగ్ మహరాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తమ ప్రతిష్టాత్మకమైన జోధ్ పూర్ నగరంలో ఈ సమావేశాలు జరగడం సంతోషకరమని,దేశం నలు మూలల నుంచి వచ్చిన జర్నలిస్టులందరికీ అభినందనలని అన్నారు.దేశవ్యాప్తంగా జర్నలిస్టు లు ఐక్యతను ప్రదర్శించడం ద్వారా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించు కోవాలని సూచించారు.భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభం అయిన మీడియా పాత్ర మహోన్నతమైందని,ప్రజలను,రాజకీయ నాయకులను అప్రమత్తం చేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకమైందని అన్నారు. మీడియా రంగంలో అనేక మార్పులు వచ్చాయని ఒకప్పటి జర్నలిజం ఇప్పుడు లేదని,సోషల్ మీడియా,ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీ వచ్చిన తర్వాత వార్తల్లో ఏది నిజమో,ఏది అబద్ధమో అర్ధం కాకుండా అయోమయంలో పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తప్పుడు వార్తల ప్రమాదం ఉందని,వాస్తవాలను ముందుకు తెచ్చి వ్యక్తిగత పరిశోధనాత్మక జర్నలిజం ద్వారా నిర్భయంగా తప్పుడు వార్తలను అరికట్టి వాస్తవాలను ప్రజల్లోకి చేరవేయడానికి పాత్రికేయులు కృషి చేయాలని వారు కోరారు. డిజిటల్ యుగంలో పెన్ను శక్తి విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఐఎఫ్ డబ్ల్యూజే లాంటి జర్నలిస్టు సంఘాలు జర్నలిజం పరిరక్షణ,జర్నలిస్టుల శ్రేయస్సు కోసం కృషి చేయాలని గజ్ సింగ్ కోరారు.ఈ సమావేశాల్లో జోధ్ పూర్ మేయర్ కుంతీ దేవ్డా మాట్లాడుతూ పాత్రికేయులు నిష్పక్షపాతమైన వార్తలను ప్రజలకు చేరవేయడం ద్వారా ఆయా రంగాల్లో మంచి ఫలితాలు వుంటాయని అన్నారు. కర్ణాటక ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అయేషా ఖానూమ్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యం నైతిక విలువల పరిరక్షణ పాత్రికేయుల చేతుల్లో ఉందన్నారు.ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా దాదాపు 500 మంది పాల్గొనగా,తెలంగాణ రాష్ట్రం నుంచి ముప్పై మంది జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశాల్లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు ఉపేందర్ సింగ్ రాథోడ్,మోహన్ కుమార్(బీహార్),ప్రధాన కార్యదర్శి విపిన్ దులి యా కార్యదర్శులు విశ్వదేవరావు (ఉత్తరప్రదేశ్) పులిపలుపుల ఆనందం (తెలంగాణ) కె.శాంత కుమారి (కర్ణాటక) బెనుధర్ పాండ(ఒరిస్సా), జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఉపాధ్యక్షులు వల్లాల జగన్,బండి విజయకుమార్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపూరావు, కంతేటి రమాదేవి,దూమర్ల భాస్కర్ మోయిజ్, పర్కాల సమ్మయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలు మారి గోపాల్,పంతాటి రవీందర్ సీనియర్ జర్న లిస్టులు రఘురాములు,తదితరులు పాల్గొన్నారు.

# పర్వతాపూర్,కిషన్ తండా రహదారి మరమ్మత్తు పనులు నిలిచిపోయి విద్యార్థుల అవస్థలు



**రామాయంపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)** రామాయంపేట మండలం పర్వతాపూర్,కిషన్ తండా గ్రామాల ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పుష్పల వాగు వద్ద ప్రధాన రహదారి చెదిరిపోయింది.రోడ్డు తెగిపోవడంతో గ్రామానికి వెళ్లే ఒకే మార్గం పూర్తిగా దెబ్బతింది.ఇప్పటికే రెండు వారాలుగా మరమ్మత్తు పనులు ఆగిపోయి ఉండటంతో గ్రామస్థులు దాదాపు ఏకాంతంలో చిక్కుకుపోయినట్లుగా పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రతిరోజు చదువుకు వెళ్లే విద్యార్థులు కష్టపడి అదే దెబ్బతిన్న రహదారిలో పడి లేస్తూ పాఠశాలలకు చేరుతున్నారు.గురువారం కురిసిన భారీ వర్షంలోనూ విద్యార్థులు తడుస్తూ గమ్యానికి చేరుకోవడం వారి అవస్థలను మరింత పెంచింది.ప్రజలు తల్లిదండ్రులు మాట్లాడుతూ "ప్రతిరోజూ మా పిల్లలు ప్రాణాలను పణంగా పెట్టి చదువుకు వెళ్ళుతున్నారు. అధికారులు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని రహదారి మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని వాపోతున్నారు.రాష్ట్రస్థాయి సమస్యగా మారిన ఈ రహదారి సమస్యపై సంబంధిత శాఖలు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# లార్డ్ వెన్స్ మోడల్ హైస్కూల్ డాన్స్ శిక్షకురాలు ఎ.మహాలక్ష్మికి నాట్య రత్నగా బెస్ట్ డాన్సర్ అవార్డు

**4వ తరగతి చిన్నారి సి.వర్షినికి బాల రత్నగా బెస్ట్ డాన్సర్ అవార్డులు..**






**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** హైదరాబాద్ పాతపట్టణం ఘాన్సీబజార్ ప్రాంతంలోని లార్డ్ వెన్స్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ విద్యావేత్త,సమాజ సేవకులు రాపర్తి దీపక్ కుమార్ పాఠశాల విద్యార్థి,డాన్స్ శిక్షకురాలు మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ఎమ్మెల్సీ రమణ,సినీ ఆర్టిస్ట్ శివారెడ్డి చేతులమీదుగా గానకోకిల,నంది అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దీపక్ కుమార్ మాట్లాడుతూ...జగిత్యాలలోని విరూపాక్ష ఫంక్షన్ హాలు యందు గానకోకిల కళానికేతన్ 33వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో గానకోకిల కళానికేతన్ గౌరవ ఎమ్మెల్సీ రమణ,వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్,అధ్యక్షులు రవికుమార్,సినీ ఆర్టిస్ట్ శివారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందు కోవడం ఆనందంగా ఉందన్నారు.ఉపాధ్యాయునిగా విద్యార్థుల కలలను నెరవేర్చడమే ఆశయంగా పనిచేస్తున్నానని,గత 21 సం.లుగా విద్యార్థులకు సేవలందించినందుకు కరస్పాండెంట్ విద్యావేత్తగా, సమాజసేవకులుగా గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డుకు ఎంపిక చేసిన గానకోకిల కళానికేతన్ అవార్డు కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్,అధ్యక్షులు రవికుమార్ కు,ప్రముఖులకు,గానకోకిల కళానికేతన్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతా పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.ఇదే పాఠశాల లార్డ్ వెన్స్ మోడల్ హైస్కూల్ కు చెందిన జానపద నృత్యం,పాశ్చాత్య నృత్యంలలో ప్రావిణ్యం గల ఎ.మహాలక్ష్మికి నాట్య రత్నగా బెస్ట్ డాన్సర్ అవార్డు రావడం,బుడి బుడి నడకల 4వ తరగతి చిన్నారి సి.వర్షినికి బాలరత్నగా బెస్ట్ డాన్సర్ అవార్డు రావడం హర్షణీయమన్నారు.

# సాదా బైనామా అమలుకు దారి సుగమం.!

**పార్కులకు నిర్మాణం కోసం రూ.4 కోట్లు మంజూరు..**
**మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు..**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** సాదా బైనామా అమలుకు దారి సుగమం అయ్యిందని ఇందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్ద మనసుతో అలోచించి చారిత్రక నిర్ణయం తీసుకుందని,ఇది హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.గురువారం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి సాదాబైనామాలు,మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన వాటి వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామా అమలుకు ఒక పరిష్కారం మార్గం చూపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.9 లక్షల దరఖాస్తులు పరిష్కారం కానున్నాయని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.2020 నాటికి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న సాదా బైనామాల అంశంతో ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అలాగే మున్సిపాలిటీ అభివృద్ధిలో మరిన్ని నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.40 లక్షలు అభివృద్ధి పనుల కోసం ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు.అదే విధంగా నందిగామలో పాఠశాల అభివృద్ధితోపాటు మరికొన్ని అభివృద్ధి పనులు చేయనున్నట్లు వెల్లడించారు.కంసాన్ పల్లి పరిధిలో ఉన్న తాండాలలో బీటీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. కొత్తూరు మండలం జహంగీర్ పీర్ దర్గాలో బస్టాండ్ తో పాటు బైపాస్ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు.చేగురు తండాలో అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు.

**పార్కుల నిర్మాణం కోసం అదనంగా రూ.4 కోట్లు..**

షాద్ నగర్ పురపాలిక పరిధిలో 4 పార్కుల నిర్మాణం కోసం అదనంగా రూ.4 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు.ఈ నిధులతో 7,9,10,వార్డులలో పార్కుల నిర్మాణం చేపట్టబోతున్నామని ఎమ్మెల్యే అన్నారు.హెచ్ఎమ్.డిఎ.నుండి అదనంగా మరమ్మతుల కోసం రూ.2.80 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.తద్వారా మున్సిపాలిటీలో శరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కావాలసినన్ని నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,కే. చెన్నయ్య శ్రీకాంత్ రెడ్డి వీరేశం హరినాథ్ రెడ్డి, సుదర్శన్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నరసింహ యాదవ్ సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి,గిరిజన నేత రఘునాయక్ ముబారక్ అలీఖాన్ లింగారెడ్డి గూడెం అశోక్,తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్**



**కామారెడ్డి,సెప్టెంబర్11(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లాలో రాబోయే ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని,జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ సూచించారు. భారత వాతావరణ శాఖ సమాచారం ప్రకారం వాతావరణశాఖ సూచనల మేరకు ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాలతో కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించాలని ఆయన కోరారు ముంపునకు గురయ్యే ప్రాంతాలు అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు చెరువులు ప్రమాదకరంగా ప్రవహించే వాగులు,వంకలు తడిసిపోయిన పాత ఇండ్లు భవనాలు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితరు అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి జిల్లాలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కలెక్టర్ కోరారు.అదే విధంగా గ్రామాలు,మండలాలు, మున్సిపాలిటీలు వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతేనే తప్ప బయటకు రాకూడదని చేపలు పట్టుటకు పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు తీసుకొని వెళ్ళరాదని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ అధికారుల సూచనలు పాటిస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైన కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ సున్నా 84 682 20069కి సమాచారం అందించి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## బీఆర్ఎస్ పదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదు..

**నౌసిలాల్ నాయక్**



**కామారెడ్డి,సెప్టెంబర్11(సూర్యరేఖ)** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కరికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని మాచారెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ అన్నారు.కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండలం,బంజపల్లి సోమరంపేట్ పేటతండాలో సోమవారం మాచారెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అనంతరం మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందజేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ10 సంవత్సరాలలో ఏఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాగానే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం,ఉచిత గ్యాస్ పథకం,మహాలక్ష్మి పథకం కింద బస్సులో ఫ్రీప్రయాణం,గృహ లక్ష్మీ పథకం,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు తోపాటు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు,మాజీ మంత్రి షబ్బీర్ అలీ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్,గ్రామ అధ్యక్షులు సంజీవ్ కుమార్ పార్టీ నాయకులు నారాగౌడ్,రవి,బుజ్జి నాయక్,శంకర్ మోహన్, రమేష్ రెడ్డి,రాజు,అనిల్, వినోద్,రాజేందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెచ్‌జీ కుటుంబానికి ఆర్థిక సాయం..



**రామయంపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)**జూన్ నెలలో కౌడిపల్లిలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందిన హెచ్‌జీ-296 శివరాం కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, ఐపీఎస్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు రూ.20వేలు,పోలీస్ శాఖ తరఫున, తోటి సిబ్బంది స్వచ్ఛందంగా సేకరించిన రూ.1,03,701 లక్షలతో కలిపి మొత్తం రూ.1,23,701- విలువైన రెండు చెక్కులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ,శివరాం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆయన పెద్ద కుమారుడు ట్రిపుల్ ఐటీ చెన్నైలో చదువు పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు."మీరు కూడా పోలీస్ కుటుంబంలో భాగమే భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు వచ్చినా తెలియజేయండి. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది"అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్.మహేందర్,ఆర్ఐ శైలేందర్,ఆర్ఎస్ఐ నరేష్,శ్రవణ్‌తో పాటు కుటుంబ సభ్యులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్,ను ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** ఉప్పల్‌లోని గణేష్‌నగర్‌లో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్‌ను కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు.కాలనీలోని అపురూప హైట్స్ సమీపంలోని ఎడిఫై స్కూల్ ప్రాంగణంలో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్‌ను ఏర్పాటు చేశారు.బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రోపరేటర్స్ చైతన్య మురళి అమూల్య,సల్ల ప్రభాకర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి,శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి,వివిధ స్కూల్స్ కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# శిథిలావస్థలోని సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలపై నివేదికలు సిద్ధం చేయాలి





కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** జిల్లాలో వర్షాల కారణంగా ప్రభావితమై శిథిలావస్థలో ఉన్న సంక్షేమ పాఠశాలలు,వసతిగృహాలు, కళాశాలల భవనాలపై సమగ్ర ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లావిద్యాశాఖ అధికారి రాధాకిషన్, ఇరిగేషన్ పంచాయతీరాజ్ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ట్విడ్సి) ఇంజనీర్లు డీఈలు సంక్షేమ పాఠశాలల అధికారులు, ఆర్‌సీఓలతో కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో మొత్తం 108 రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్లు, కళాశాలలు పాఠశాలలు ఉన్నాయని,వాటిలో పాత భవనాలు వర్షాకాలం కారణంగా కూలిపోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఇరిగేషన్,పంచాయతీరాజ్ విభాగాల ఆధ్వర్యంలో భవనాల పరిస్థితి పరిశీలించి అత్యవసర మరమ్మతులు అవసరమైన వాటిని గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని ఆయన సూచించారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పారదర్శకంగా నివేదికలు తయారు చేసి గడువు తేదీలోగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పాఠశాలలు వసతిగృహాల్లో మౌలిక వసతుల అవసరాలపై కూడా ఆయన ఆరాతీశారు.ఈ సమావేశంలో సంక్షేమశాఖ ఉన్నతాధికారులు, ఇరిగేషన్ పంచాయతీరాజ్ ట్విడ్సిఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు.. వర్షాన్ని లెక్కచేయని క్యూలైన్‌లు





**రామయంపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల,ధర్మారం గ్రామాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పంటలకు అత్యవసరమైన యూరియా కోసం తెల్లవారుజాము నుంచే సొసైటీ ఎదుట బారులు తీరారు.ఉదయం నుంచి వర్షం కురుస్తున్నా,తడుస్తూనే ఒక బస్తా యూరియా కోసం ఎనిమిది గంటలపాటు క్యూలైన్‌లలో నిలబడ్డారు."తడిసినా పర్వాలేదు మా పంటలకు యూరియా లేకపోతే ఎండిపోతాయి"అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా రైతులు కూడా వర్షాన్ని లెక్కచేయకుండా లైన్లలో నిలబడటం గ్రామాల్లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో రైతులు స్పష్టంగా డిమాండ్ చేస్తున్నారు.ఇక మాకు హామీలు వద్దు వెంటనే యూరియా సరఫరా చేయాలి.పంటల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి





ఏబీవీపీ రాష్ట్ర నాయకులు బండారి ప్రశాంత్

**రామాయంపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)** రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్న రూ.8,300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)రామాయంపేట శాఖ డిమాండ్ చేసింది.స్థానిక బస్టాండ్ వద్ద గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేటశాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న రూ.8300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని,స్థానిక బస్టాండ్ వద్ద బయట నుంచి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. నిరసన కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ...ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల హక్కు, ప్రభుత్వం ఇచ్చే దానం కాదు.పేద,మధ్యతరగతి విద్యార్థులు ఈ నిధుల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలపై స్పందించకపోగా కేవలం డైవర్షన్ రాజకీయాలతోనే రోజులు గడుపుతున్నారని విమర్శించారు.అతను హెచ్చరిస్తూ,విద్యార్థుల సమస్యలు,స్కాలర్‌షిప్‌లు తక్షణమే పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ విస్తృత స్థాయి ఆందోళనలు,ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో నగర కార్యదర్శి సంయుక్త కార్యదర్శి అర్జున్,హరిహర ఆదర్శ్ చందు,మల్లికార్జున్,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ టిఎల్ఎం మేళాకు ఎంపికైన రోజా రమణి,కి సన్మానం..



**నిజాంపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)**జిల్లా లెవెల్ టిఎల్ఎం మేళాలో నిజాంపేట మండలం చల్మెడ ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన రోజా రమణి, తను తయారు చేసిన తెలుగు గుణింత అక్షరాలు మరియు అచ్చులు అనే దానిపై చేసిన టిఎల్ఎం జిల్లా లెవెల్ మొదటి బహుమతి పొంది స్టేట్ లెవెల్ టిఎల్ఎం మేళాకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాములుగౌడ్,తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి యాదగిరి ఆధ్వర్యంలో రోజా రమణి,ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్ బాగ్ లో ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్11(సూర్యరేఖ)**కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని ఖాదర్ బాగ్‌లో ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ ప్రాథమిక కార్యాలయం ఇనాగుమ్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కార్వాన్ నియోజకవర్గం ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్,అతిధులుగా నానల్ నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్,లు హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఖాదర్ బాగ్ ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ ప్రైమరీ యూనిట్ ప్రెసిడెంట్ సయ్యద్ అలీ,మహ్మద్ కమర్,మహ్మద్,క్రియాశీల సభ్యులు మహ్మద్ ఆజం,మహ్మద్ తాజ్,సయ్యద్ షోయిబ్,మహ్మద్ మునస్సార్,మొహమ్మద్ అబ్దుల్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం..



**నిజాంపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ బాలుర వసతి గృహం నందు బుధవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా నివేదికలు,పెరిగిన మెస్ చార్జెస్ మరియు కాస్మెటిక్ చార్జెస్,విద్యార్థులకు అందిస్తున్న భోజనం సరఫరా చేసిన వస్తువుల గూర్చి వసతి గృహంలో ఉన్న మౌలిక వసతులు,విద్యార్థుల ఆరోగ్యం వసతిగృహ సెలవుల గురించి విద్యార్థులు చేయవలసిన పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏ.లింగేశ్వర్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి.శ్రీనివాస్, వసతిగృహ సంక్షేమ అధికారి, తల్లిదండ్రులు,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చల్మెడ వాగు ఉధృతి..




**నిజాంపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)** మండలం చల్మెడ సోమయ్య చెరువు అలుగు పారడంతో వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది.అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులో నీరు పెరిగింది.ఈ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.గత రెండు రోజులుగా ఎండలు,ఆపై ఒక్కసారిగా వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరించారు. గోరువెచ్చని నీరు తాగాలని,ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం..

**షబ్బీర్ అలీ**





**కామారెడ్డి,సెప్టెంబర్11(సూర్యరేఖ)** ప్రజాపాలనలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ బీసీ డిక్లరేషన్ అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బీసీ బహిరంగ సభను విజయవంతం చేయాలంటూ కామారెడ్డి నియోజకవర్గం బిక్కనూర్ బీబీపేట దోమకొండ మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క హాజరయ్యారు.అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ...ఈరోజు అధికారంలో ఉన్నామంటే కార్యకర్తల 10 సంవత్సరాల పోరాట ఫలితమే అని గుర్తు చేశారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని తెలిపారు.బీసీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ మా నివాసంలో జరిగిందని కామారెడ్డి పట్టణంలోని డిక్లరేషన్ చేశారని బిసి డిక్లరేషన్ అమలు విజయవత్సవ సభ కూడా కామారెడ్డిలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని షబ్బీర్ అలీ అన్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ. కామారెడ్డి పట్టణంలో నిర్వహించే బీసీ శంఖారావ సభను కని విని ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.నీతి నిజాయితీ నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని,రాష్ట్రం పంపిన బిల్లును కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకుంటూ రాజకీయం చేస్తుందని మంత్రి సీతక్క అన్నారు.కేటీఆర్ సోషల్ మీడియాను దగ్గర పెట్టుకొని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని బద్దం చేయాలని చూస్తున్నాడని ఆమె కేటీఆర్ పై ధ్వజమెత్తారు.గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని,డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వలేదని,ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో కొత్త పథకాలు తీసుకువస్తూ మహిళా క్యాంటీన్లు, మహిళలకు బస్సులు,పెట్రోల్ బంకులు ఇలా అనేకమైన పథకాలు తీసుకొచ్చి వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు తోపాటు ఆయా మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు

## యువత మత్తుకు బానిస కావద్దు..

**షిటీమ్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నరేష్**



**మంచిర్యాల,సెప్టెంబర్ 1(సూర్యరేఖ)**యువత మత్తుకు బానిస కావద్దని మంచిర్యాల జిల్లా షిటీమ్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నరేష్ అన్నారు. గురువారం జిల్లా షిటీం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో విద్యార్థులకు డ్రగ్స్ పై షిటీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా షిటీమ్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ...డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు,జిల్లాలో ఉన్న షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కలిపించారు.షిటీం నిర్వహించే విధుల గురించి,మానవ అక్రమ రవాణా ఫోక్సో చట్టాల గురించి,బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి,ఈవ్ టిజింగ్,టీ-సేఫ్ అప్లికేషన్,పోష్ యాక్ట్ పై వివరించారు. సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల పైన,సైబర్ క్రైమ్స్,సైబర్ హెల్ప్ లైన్ నంబర్1930,డయల్ 100 ప్రాముఖ్యతపై వివరించారు. సమాజ రుగ్మతలు,సమాజంలో జరుగుతున్న నేరాలు,వాటి నుండి ఎలా రక్షణ పొందాలని అవగాహన కలిపించారు. మహిళలు,పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి వివరించారు.సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాలపై అవగాహన కలిపించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, రామగుండం షీటీమ్ నెంబర్ 6303923700కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. పోకిరిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షిటీమ్ ఎస్ఐ హైమ,ఉషారాణి కానిస్టేబుల్స్ శ్రవణ్, సతీష్,జ్యోతి,శ్రీలత,శైలజ,కాలేజి వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే.!





**ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**షాద్ నగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** ఉత్తమ ఉపాధ్యాయులుగా కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీశైలంకు ఘన సన్మానం...నిన్న కొంగర కలాన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జ్ఞాపిక,ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి శాసన మండలి చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్,లు చంద్రారెడ్డి శ్రీనివాస్,జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు,మండల విద్యాధికారులు,ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టుకాలనీ, హెచ్ఎంటినగర్ లింకు రోడ్డుకు మహార్దశ..





**రూ.17 లక్షలతో నూతన రోడ్డు నిర్మాణ పనులు..**

**కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్**

**ఉప్పల్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ హైకోర్టుకాలనీ నుండి హెచ్ఎంటికాలనీ వరకు ఉన్న మట్టి రోడ్డు బాగా పాడైపోయి పెద్ద పెద్ద గుంటల మయంగా మారిందని,అటు వాకర్లకు, టూవీలర్ల రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారింది. గురువారం 25 కాలనీలా ప్రజలు కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే స్పందించిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసి మట్టి రోడ్లను బాగు చేయాల్సిందిగా కోరడం జరిగింది.వెంటనే స్పందించిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు సుమారు రూ.17 లక్షలు మంజూరు చేయడంతో దానికి సంబంధించిన ఇరిగేషన్ ఏఈ. సుధీర్,కాంట్రాక్టర్,తో రోడ్డు పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఇరిగేషన్ ఏఈ సుధీర్ కి వీలైనంత తొందరలో రోడ్డు మరమ్మత్తులు పనులు చేపట్టి నూతన రోడ్డుని వీలైనంత త్వరలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్ బాలకృష్ణగౌడ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్,ఎండి గౌస్,ఎండి షఫీ, శ్యామ్,బంటి,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం కొనసాగుతున్న రైతు తిప్పలు







**తెల్లవారుజామునుంచే సొసైటీ ముందు బారీ లైను..**

**ఒక బస్తా కోసం ఎనిమిది గంటల పడిగాపులు.**

**యూరియా లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన..**

**నిజాంపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాలడి,ధర్మారం గ్రామంలో వర్షం పడుతున్నప్పటికీ రైతులు యూరియా కోసం తెల్లవారుజాము నుంచే సొసైటీ ముందు బారులు తీరి క్యూలైన్ లో నిలబడ్డారు. ఉదయం నుంచి వేచి చూస్తున్న రైతులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తడుస్తూనే యూరియా కోసం బారులు తీరారు.తడిసిన పర్వాలేదు మా పంటలకు యూరియా చాలా అవసరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహిళా రైతులకు కూడా వర్షాన్ని లెక్కచేయకుండా యూరియా కోసం లైన్ లో నిలబడి ఉన్నారు.యూరియా కొరతా నివారించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు రైతులకు సరిపడా యూరియా అందించాలని వారు డిమాండ్ చేశారు.అలాగే నిజాంపేట మండల కేంద్రంతో పాటు నందిగామ గ్రామాలకు రెండు లారీల యూరియా రావడంతో పోలీసు పహారా మధ్య రైతులకు ఒక యూరియా బస్తాన్ని అందించారు. ఆకలైతున్నప్పుడు అన్నం పెట్టాలే కానీ ఆకలి తీరినాక అన్నం పెడితే ఎట్లా అని రైతులు ప్రభుత్వానికి ప్రశ్నించారు.ఇకనైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి రైతులకు సకాలంలో యూరియాను అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రైతులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ పుట్టినర్సింలు వ్యవసాయ విస్తీర్ణ అధికారి సునీత రైటర్ రాజు విజయ్, అశోక్,సీఈఓ రమ్య,గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# నత్తనడకన సాగుతున్న నందిగామ బ్రిడ్జి పనులు





**నిజాంపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)** మండలం నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి కృంగిపోయి మెదక్ నుండి సిద్దిపేటకు రాకపోకలు నిలిచిపోయి 15 రోజులు అవుతున్న అధికారులకు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని లక్ష్మణ్ అన్నారు.నిజాంపేట నుండి రామయంపేటకు వెళ్లాలంటే ప్రత్యామ్నాయంగా వేరే గ్రామాల నుండి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని,15 రోజులు అవుతున్న పూర్తిగా చేయని పనులు ఇంకెన్ని రోజులు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తారని అధికారులకు ప్రశ్నించారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి తాత్కాలిక రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని,లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్,గుండు శ్రీకాంత్, శివకుమార్,ఉన్నారు.

# ఆదర్శనగర్ లో ఓంసాయి ఐక్లినిక్, ఆప్టికల్స్ మూడవ బ్రాంచ్ ప్రారంభం





**నేర్ధం ఈశ్వరమ్మ**

**ఉప్పల్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** ఉప్పల్–చిలుకానగర్ ప్రధాన రహదారి ఆదర్శ్ నగర్ లో హెచ్ పిపెట్రోల్ బంక్ ఎదురు నోవా బేక్విట్ హాల్ బిల్డింగ్ మొదటి అంతస్తులో ఉప్పల్ ప్రజలచే 30 సంవత్సరాల అభిమానాన్ని,ఆదరణని పొందిన ఓంసాయి ఐక్లినిక్ ఆప్టికల్స్ మూడో బ్రాంచ్,ను ప్రారంభించారు.ఓం సాయిహోమియోపతి క్లినిక్,స్టోర్ డాక్టర్ నేర్ధం మనిషాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. అడ్వకేట్ నేర్ధం అనూషగౌడ్ లీగల్ కన్సల్టెన్ కార్యాలయాన్ని,నేర్ధం ఈశ్వరమ్మగౌడ్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులు నేర్ధం భాస్కర్ గౌడ్,నేర్ధం విజయలక్ష్మి పంజాల వెంకటేష్ గౌడ్,నేర్ధం సౌభాగ్యలక్ష్మి,నేర్ధం స్నేహ,డాక్టరు మనిషాగౌడ్ అడ్వకేట్ అనూషగౌడ్ నేర్ధం బాలకృష్ణ గౌడ్,కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభించారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

**సి.పి.ఐ.పార్టీ నారాయణపేట జిల్లా కార్యదర్శి టి.నరసింహులు**




**నారాయణపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)**ఈనెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయండి సెప్టెంబర్ 11న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు ఉద్దేశించి అలనాటి పోరాటం అమరుల త్యాగం మరువలేనిదని నారాయణపేట జిల్లా రాష్ట్రంలో జరుగుతున్న వారోత్సవాలను అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయగలరని నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటంనే అధికారికంగా నిర్వహించలేక పోయింది,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలంటే స్వరాష్ట్రం కావాలని ఆనాటి స్వరాష్ట్రం తెచ్చుకున్నాం,ఆనాటి రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతూ వస్తుండేవి ఇప్పుడు స్వరాష్ట్రం వచ్చి13 సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా బీఆర్ఎస్ ప్రభుత్వం,కాంగ్రెస్ ప్రభుత్వం,తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించట్లేదు తక్షణమే తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని సిపిఐ డిమాండ్, చేస్తూ 1947ఆగస్టు15న భారతదేశానికి స్వతంత్రం సిందించిన తెలంగాణ రాష్ట్రానికి మాత్రం భారత దేశంలో విలీనం కాలేదు,ఆనాటి నైజాం నవాబు నేను హైదరాబాద్ సంస్థానాన్ని ప్రత్యేక దేశంగా ప్రకటించుకుంటానని కరాకండిగా చెప్పడం జరిగిందని, ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్రనాయకులు రవి నారాయణరెడ్డి మగ్దూం మోయున్దిన్,బద్దం ఎల్లారెడ్డి,లు1947 సెప్టెంబర్ 10న తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రానార్పణ చేశారు,దున్నే వాడికి భూమి కావాలని 10 లక్షల ఎకరాలను పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కిందన్నారు తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా3000 గ్రామాలను విలీనం చేయడం,సాయుధ పోరాటం ద్వారా నైజాం నవాబులను మెడలు వంచి తెలంగాణను భారత దేశంలో విలీనం చేపించడంలో మహోత్తమమైన జరిగిన పోరాట సమరంలో నవాబు నైజాములు తలోగ్గి భారతదేశంలో తెలంగాణను విలీనం చేస్తామని నవాబు అంగీకరించడంతో ఆనాడు పటేల్ సైన్యం ఆలోచించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితే కమ్యూనిస్టు రాజ్యం ఏర్పడుతుందని భయపడి పోలీస్ బలగాలతో వచ్చిమేము భారత దేశంలో విలీనం చేస్తున్నాం అని చెప్పి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీ కరించే విధంగా ఆనాటి పాలకులు చిత్రీకరించారు.నేటికీ తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాల తో లిఖించబడింది.అంటే కమ్యూనిస్టు త్యాగదనుల పోరాట ఫలితమే ఈనాడు తెలంగాణకు స్వతం త్రమైన స్వతంత్రం వచ్చినట్లు అని అన్నారు, ఈనెల11నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. సంతోష్,మద్దూరు మండల కార్యదర్శి చాకలి వెంకటేశు,సిహెచ్ గణేష్,రాములు. మొగులప్ప సరోజనమ్మ నారాయణమ్మ,మన్నెమ్మ,నర్సమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## దసరా లోపు హ్యాండ్లూమ్ఎక్సలెన్స్ పనులు పూర్తి చేయాలని..జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



**నారాయణపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)**గురువారం జిల్లా కలెక్టర్ సెంటర్ ఆఫ్ హ్యాండ్లూమ్ ఎక్సెన్స్ సందర్శించి రివ్యూ చేయడం జరిగింది. బ్యాలెన్స్ పనులు తొందరగ కంప్లీట్ చేయ వలసినదిగా ఆదేశించడం జరిగినది.ఇందులో టీజీ ఎంఎస్ ఐడీసీ ఈఈ రతన్ కుమార్ ఓఎస్ డి టెస్కో, హైదరాబాద్ శ్రీలత టెస్కో హైదరాబా ద్,ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ డి.బాబు,సహాయ సంచాలకులు చేనేత జౌళిశాఖ మహబూబ్ నగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు..

**బాధ్యతారాహిత్యానికి కొల్చారం ఆరోగ్య కేంద్ర సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్న కలెక్టర్**
**కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక సందర్శనలో వైద్య సిబ్బందిపై వేటు..**
**సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**కొల్చారం,ఆగస్టు11(సూర్యరేఖ)** కొల్చారం పీహెచ్సీలోని రక్త పరీక్షల గది,మందులు అంద జేసే గది,ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్,టాయిలెట్స్, వాక్సినేషన్, ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచాలని,స్క్రాప్ ను వెంటనే తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.విధులలో నిర్లక్ష్యం వహిస్తూ హాజరు పట్టికలో సంతకం చేసి విధులకు గైరాజర్ అయిన ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం చర్యతీసుకున్నారు.జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శన సమయంలో,మెదక్ జిల్లా కొల్చారం పిహెచ్సికి చెందిన కింది ఉద్యోగులు ఎటువంటి సమాచారం లేకుండా,ముందస్తు అనుమతి లేకుండా హాజరు పట్టికలో కింద సంతకం చేసిన వ్యక్తి నుండి ఎటువంటి సెలవు మంజూరు లేకుండా అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్నట్లు గమనించినట్లు కలెక్టర్ తెలిపారు.విధులకు హాజరైనట్టు అటెండెన్స్ రిజిస్టర్లో ఉన్నప్పటికీ అనధికారికంగా వారు విధుల్లో అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక విచారణ నిర్వహించిన తర్వాత, ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీరామ్ను ఆయన ఆదేశించారు.

## అటవీ భూములను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**



**నారాయణపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ):**అటవీ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉన్నదని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్లో అటవీశాఖపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో అటవీ భూములు లింగంపల్లి,చిన్న జట్రం బోయిన్పల్లి కోటకొండ అమ్మిరెడ్డిపల్లి తిరుమలపూర్, అభంగాపూర్ ఎక్లాస్పూర్,బెహరం కొండ ధన్వాడ మండలంలోని కొండాపూర్ కిష్టాపూర్ గోటూరు మద్దూరు పల్లెర్ల తదితర గ్రామాలలో అటవి భూములు ఉన్నాయని తెలిపారు.పిఓబి భూభారతి క్రింద కొన్ని టాలీకావడం లేదని అధికారులు తెలిపారు.అసైన్మెంట్ ల్యాండ్, ఫారెస్ట్ ల్యాండ్ వెరిఫై చేయాలి,తహసీల్దార్,లు సర్వే నెంబర్ ద్వారా రికార్డ్స్ వెరిఫై చేయాలని వారం రోజుల పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.శ్రీను ఫారెస్ట్ అధికారి ప్రసాద్ రెడ్డి,ఏడి సర్వేయర్ ఆర్డిఓ రామచందర్,నారాయణపేట తాహసిల్దార్ అమరేందర్,ధన్వాడత తాహసిల్దార్ సింధుజ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బెల్లంపల్లిలో జాతీయ అటవీ అమరుల దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి,సెప్టెంబర్11(సూర్యరేఖ)**బెల్లంపల్లి మండలంలో జాతీయ అటవీ అమరుల దినోత్సవాన్ని భక్తి భావంతో,ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బడుతున్న కష్టాల మధ్య జీవనం సాగిస్తున్న బీపీఎల్ గుర్తింపు పొందిన ప్రజల కోసం అటవీ శాఖ ప్రత్యేక సేవలు అందజేయడం జరిగింది.వేడుక ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించి అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి పూర్ణచందర్ ప్రత్యేకంగా పాల్గొని అటవీ శాఖ చేపట్టిన పథకాలు,సేవల గురించి వివరించారు. ముఖ్యంగా అటవీ విభాగం ద్వారా నిరుపేద, కష్టాంతర జీవనం గడిపే ప్రజలకు అందిస్తున్న ఆర్థిక మద్దతులు విద్యాసహాయాలు విత్తన పంపిణీలు, పారిశుద్ధ్య సామగ్రి అందించడం వంటి అనేక సేవల వివరాలను ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా అధికారులు,అటవీ అమరుల త్యాగానికి గుర్తు చిహ్నంగా నిలువుదలగా ఉన్న అటవీ శాఖ విధులను ప్రజలకు వివరించారు. బీపీఎల్ గుర్తింపు పొందిన ప్రజల జీవితంలో ప్రజావంతమైన మార్పులు తీసుకురావడం కోసం అటవీశాఖ ప్రతినిధులు వివిధ పథకాలు అమలులో ఉన్నట్లు తెలియజేశారు.అటవీ అధికారులు స్వచ్ఛమైన ఉత్సాహంతో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఒక్కరి హృదయాలలో అటవీ అమరుల త్యాగానికి గౌరవంగా నిలిచేలా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో అటవీశాఖ పట్ల నమ్మకం పెరిగినదే కాకుండా,పేదల సమస్యలు పరిష్కరించేందుకు అటవీశాఖ అంకితభావాన్ని ప్రదర్శించింది.

# మందమర్రి ఏరియాను సందర్శించిన డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్





**మందమర్రి,సెప్టెంబర్11(సూర్యరేఖ)** సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు గురువారం మందమర్రి ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ ఆయనకు ఘన స్వాగతం పలికి జ్ఞాపికగా పూల మొక్కను అందజేసి,శాలువాతో సత్కరించారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణతో కలిసి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు ఏరియా అధికారులతో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కేకే ఓసీపీ,పి.ఓ.బి ప్లాంటును సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులకు ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు.ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని అన్నారు.వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.కేకే ఓసీలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పి.ఓ.బి ప్లాంట్ పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం.విజయ ప్రసాద్ కెకె ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్,గని మేనేజర్ రామరాజు, సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి,ఏరియ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో బారి వర్షం..

**నీట మునిగిన కాలనీలు..**

**రహదారులన్నీ జలమయం..**

**మెదక్ లో 13 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు..**










**రామాయంపేట,సెప్టెంబర్11 (సూర్యరేఖ)** మెదక్ జిల్లాలో వానలు దంచికొట్టాయి.మెదక్ పట్టణంలో రెండు గంటల వ్యవధిలో 13 సెం.మీ అతి భారీ వర్షం నమోదైంది.దీంతో పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి.లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.భారీ వర్షంతో గాంధీనగర్ కాలనీ సాయినగర్ ఆటోనగర్ మిలిటరీ కాలనీలల్లో ఇళ్లలోకి నీళ్లు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.గర్ల్స్ కాలేజీ ప్రాంతమంతా చెరువులాగా తయారైంది.దీంతో విద్యార్థులు ఇళ్లకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.జేఎన్ రోడ్డుతో పాటు మెదక్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీళ్లు చేరడంతో వాహనదారులు అనేక అవస్థలు పడ్డారు.రోడ్లపై చేరిన నీళ్లను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు జేసిబిల సహాయంతో చర్యలు చేపట్టారు.మరోవైపు మెదక్ మండలంలోని రాజీపల్లి 9.2 సెంటిమీటర్లు పాతుర్ 8 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. అక్కడక్కడా పెంకుటిల్లు సైతం కూలిపోయాయి.మెదక్ పట్టణంలోని మహబూబ్ నగర్ కాలువ పోర్లడంతో పలు కాలనీల్లోకి మురికి నీరు చేరింది.లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు.

## ప్రమాద అంచుల్లో మాందాపూర్ ట్రాన్స్‌ఫార్మర్..



**అందోల్,సెప్టెంబర్ 11(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మాందాపూర్ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సపోర్ట్ గా ఉన్న దిమ్మె తెగిపోవడంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని ప్రమాద అంచుల్లో ఉంది.విద్యుత్ శాఖ అధికారులు చూస్తూ కూడా గత సంవత్సరాల నుంచి ప్రమాద అంచుల్లో ఉన్నదని తెలిసి కూడా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.ఏ క్షణాన ఏమి జరుగుతాదొ అన్న భయంతో ప్రజలు భయపడుతున్నారు.వెంటనే విద్యుత్ శాఖ అధికారులపై పనిచేస్తున్న లైన్మెన్, ఏఈపై ఉన్నతాధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారిని విధులను నుంచి తొలగించాలని మాందాపూర్ గ్రామ ప్రజలు యువజన సంఘాల నాయకులు ఆరోపించారు.

## భూభారతి దరఖాస్తులను వేగవంతం చేయాలి.

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం,సెప్టెంబర్11(సూర్యరేఖ)** భూభారతి దరఖాస్తులను వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. గురువారం కొల్చారం తాహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి భూ భారతి రెవెన్యూ దరఖాస్తులను వేగవంతం చేసి తక్షణమే పరిష్కరించాలని సూచించారు.గ్రామసభల ద్వారా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయని అడిగి తెలుసుకున్నారు.దరఖాస్తులను త్వరతిగతిన పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కలెక్టర్ వెంట కొల్చారం తాహసిల్దార్ శ్రీనివాసాచారి, డిప్యూటీ తాహసిల్దార్ నాగవర్ధన్,ఆర్ఐ ప్రభాకర్, మండల రెవెన్యూ అధికారులు,సిబ్బంది,వివిధ గ్రామాల ప్రజలు ఉన్నారు.

## తప్పుడు హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసగిస్తోన్నకాంగ్రెస్..

జీవన్ సింగ్



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్11(సూర్యరేఖ)**జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు కోసం రెట్టింపు ఉత్సాహంతో పని చేసి అత్యధిక మెజారిటీ అందించాలని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ తెలిపారు.ఈ సందర్భంగా వారి నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ... తెలంగాణ వాణి వినిపించాలన్న,రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలన్నది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ వైఖరి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని జీవన్ సింగ్ కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని,రాష్ట్రంలో నాయకులు రాజకీయ అవసరాల కోసం మాత్రమే పార్టీ మారుతున్నారు తప్ప కార్యకర్తలు చెక్కు చెదరకుండా ధృడంగా ఉన్నారని జీవన్ సింగ్ అన్నారు.

# సర్కారు వైద్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలి





**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.**

**నారాయణపేట,సెప్టెంబర్11(సూర్యరేఖ)**సర్కారు దవాఖానాల్లో అందించే వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.అన్ని వసతి సౌకర్యాలతో పాటు,వైద్యులు అందుబాటులో ఉండి,మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అవుతుందన్నారు.కోస్గి పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్యకేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆస్పత్రిలోని క్యాజువాలిటీ,రక్త పరీక్షలగది మెయిల్ ఫిమేల్,చిన్నపిల్లల వార్డులతో పాటు రక్త పరీక్షల గది, ఎక్సరే ల్యాబ్ గదులను ఆమె పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఎవరెవరు ఏరుగ్మతతో వచ్చారని వాకబు చేశారు.అనంతరం ఆస్పత్రిలోని వైద్య బృందంతో ఆస్పత్రి ప్రగతి,పని తీరుపై సమీక్ష జరిపారు.ఆస్పత్రికి సంబంధించిన ప్రగతి నివేదికను,పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రి క్యాడర్ స్ట్రెంత్,ఖాళీల వివరాలను అడిగి తెలుసుకున్నారు.గతేడాది ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలు,ఇప్పటి వరకు జరిగిన ప్రసవాల వివరాలను చూశారు. మలేరియా,టైఫాయిడ్, డెంగ్యూ,చికెన్ గున్యా తదితర వ్యాధుల నమోదు, అడ్మిషన్,డిశ్చార్జి వివరాలతో పాటు సాధారణ ప్రసవాలు,సిజరిన్లు ఎన్ని జరిగాయని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఆస్పత్రి ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు అందించిన వైద్య సేవల పూర్తి వివరాలు,ఆస్పత్రికి అవసరమైన సదుపాయాలు సౌకర్యాలు ఏమేమి అవసరమో ఒక నివేదిక తయారు చేసి ఇవ్వాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ మల్లికార్జున్,ను ఆదేశించారు మద్దూరు సీహెచ్ సీ పరిశీలన మద్దూరు కమిటీ ఆరోగ్య కేంద్రంలో ఎక్స్ రే సేవలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు.గురువారం మద్దూరు సీహెచ్ సీను ఆమె తనిఖీ చేసి,ఔట్ పేషెంట్,ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.చిన్న పిల్లల వార్డు,జనరల్ వార్డ్,ను పరిశీలించారు.ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు.మంజూరైన రూ.25 లక్షల నిధులతో చేపట్టే ఆస్పత్రి ప్రహరీ గోడ నిర్మాణ పనులు ఎంత వరకు వచ్చాయని ఆర్ఎంఓ పావని అడిగారు.అలాగే ఆస్పత్రికి మంజూరైన రూ.30 లక్షల జనరేటర్ విని యోగం గురించి వాకబు చేశారు.ఇంకా ఆస్పత్రికి అవసరమైన రిక్వైర్మెంట్లు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు.కాంపౌండ్ వాల్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని,త్వర లోనే జనరేటర్ వినియోగంలోకి తీసుకువస్తామని పావని తెలిపారు.ఆస్పత్రికి సంబంధించి అండర్ గ్రౌండ్ వై రింగ్ సిస్టం అవసరమని పావని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతిపాదనలు పంపించి కాడ నిధుల నుంచి పనులు చేయించాలని సూచించారు. అవసరమైన మందులు ముఖ్యంగా పాము కాటు మందులు (యాంటీ వీనం) అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఇంకా ఏవైనా రిక్వైర్మెంట్స్ ఉంటే ప్రతిపాదన సిద్ధం చేసి పూర్తిని వేదికను తయారు చేసుకోవాలని సూచించారు.

# జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు





**తలకొండపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..**

**రంగారెడ్డి,సెప్టెంబర్11(సూర్యరేఖ)**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తలకొండ పల్లిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులను నాయకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి చంప్లా నాయక్,హెచ్ఎం ఝాన్సీ లక్ష్మి,మాజీ సర్పంచ్ లలిత జోతయ్య మాజీ ఎంపీటీసీ యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్,యాదయ్య, నూకం శేఖర్ ముదిరాజ్,శ్రీకాంత్ చారి,రవీందర్ యాదవ్,కాటిక నరేష్ ముదిరాజ్ రంగారెడ్డి నర్సింహా రెడ్డి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత మా బాధ్యత.!







**విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు షీటీం అవగాహన..**

**షాద్ నగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** అమ్మాయిల మహిళల భద్రత మనందరి బాధ్యత అన్నారు షీటీమ్ సభ్యులు..పట్టణంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భవాని శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షీటీం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా షిటీమ్ సభ్యులు మాట్లాడుతూ... ఇందులో భాగంగా షీటీం మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.ముఖ్యంగా విద్యార్థినీలు,మహిళల రక్షణ కోసం నిత్యం బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీటీం నిరంతరంగా నిఘా ఉంటుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 9490617444 గల నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు,కళాశాల భవాని శంకర్,తో పాటు డైరెక్టర్స్ కరుణాకర్,రఘు, లెక్చరర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఎల్ టియు మహాసభలను విజయవంతం చేద్దాం..



**కామారెడ్డి,సెప్టెంబర్11(సూర్యరేఖ)** అక్టోబర్ 11,12 తేదీల్లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్టియు రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేద్దామని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సిద్ధిరాములు అన్నారు.నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో బీడీ కార్మికులచే గోడ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...అక్టోబర్ 11,12 తేదీల్లో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రెండవ మహాసభలను జయప్రదం చేయాలని బీడీ కార్మికులకు పిలుపునిచ్చారు.

## శబాష్ పోలీస్ అనిపించుకున్నా ఎస్సై చైతన్య కిరణ్



**అందోల్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం టీవీఎస్ మోటార్ సైకిల్ బాలమొల్ల అంజయ్య వాహనం కనిపించకుంట పోయింది.దీంతో అంజయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.వెంటనే ఎస్సై కేసు నమోదు చేసుకుని రాయి కోడ్ పోలీస్ సిబ్బందితో కలిసి చాకచక్యంగా వ్యవహరించి జరాసంగంలో మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకున్నాడు.వాహనం యజమాని అంజయ్యకుకి అప్పగించడం జరిగింది.ఎస్సై రాయికోడు మండలంలోని ప్రజలు శభాష్ అని మెచ్చుకున్నారు.అంజయ్య ఎస్సై చైతన్య కిరణ్, పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బీఎంఎస్ పిలుపు మేరకు సింగరేణి కార్మికులకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ శక్తివంతమైన నిరసన





**బెల్లంపల్లి,సెప్టెంబర్ 11(సూర్యరేఖ)** బీఎంఎస్ పార్టీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఉద్యమాన్ని చేపట్టారు.మందమర్రి జిఎం ఆఫీస్ ముందు కార్మికులు తమ డిమాండ్లను ప్లేకార్డ్లతో ప్రతీకాత్మకంగా నిరసిస్తూ తక్షణమే అమలు చేయాలని మెమొరండం జిఎం ఆఫీస్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నుండి అందుగుల శ్రీనివాస్ రజినీకాంత్, ముఖ్యంగా న్యాయవాది నల్లుల సంగీత పాల్గొని కార్మికుల హక్కుల పరిరక్షణలో అద్భుత నాయకత్వాన్ని ప్రదర్శించారు.నల్లుల సంగీత సమగ్ర ప్రసంగం ద్వారా కార్మికుల సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడంలో,వారి సంక్షేమం కోసం శక్తివంతమైన మద్దతు అందించారు.భారతీయ జనతా పార్టీ నాయకులు,సింగరేణి కార్మిక నేతలు, కార్యకర్తలు ఈ ఉద్యమంలో పాల్గొని కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు.వారి డిమాండ్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.న్యాయవాది నల్లుల సంగీత ప్రజాప్రతినిధిత్వం,ప్రజాసేవను పరిరక్షిస్తూ కార్మికులకు న్యాయం కల్పించాలనే సంకల్పం ఈ ఉద్యమానికి కొత్త బలాన్ని ప్రదర్శించారు.

# అటవీ అమరవీరుల త్యాగాలు ఉరకే పోనివ్వం

జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ
పీడీ యాక్టుకు తగిన సవరణలతో నేరస్తులకు కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్న మంత్రి..
ఇకపై ప్రతిభావంతులైన ఫ్రంట్‌లైన్ అధికారులకు ఏటా రూ.10 వేలు నగదు పురస్కారం..
క్రమృగాల దాడిలో మరణిస్తే ఇక పై రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా.
మంత్రితో కలసి అమరులకు నివాళులు అర్పించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,డీజీపీ డాక్టర్ జితేందర్,ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, రాష్ట్ర అటవీ ప్రధాన అధికారిణి డాక్టర్ సువర్ణ,లు





**రాజేంద్రనగర్,సెప్టెంబర్11(సూర్యరేఖ)** అటవీ సంపద పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని రాష్ట్రఅటవీ శాఖశాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.ఇకపై ప్రతిభావంతులైన ఫ్రంట్‌లైన్ అధికారులకు ఏటా రూ. 10 వేలు నగదు పురస్కారం అందిస్తామని ఆమె ప్రకటించారు.అటవీ సంపదను దోచుకునే స్మగ్లర్లు, అరాచక ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాల ర్పించి అమరణల త్యాగాలు వృథా కానివ్వకుండా వారి ఆశయాలకు అనుగుణంగా అటవీశాఖ అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. గురువారం నగరంలోన నెహ్రూ జూలాజికల్ పార్కు ఆవరణలోని అమరవీరుల విగ్రహం వద్ద నిర్వహించిన జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,డీజీపీ డాక్టర్ జితేందర్,రాష్ట్ర అటవీ ప్రధాన అధికారిణి డాక్టర్ సువర్ణలతో కలసి పాల్గొని స్మారక చిహ్నం వద్ద పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ విధి నిర్వహణలో అటవీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో 198 4వ సంవత్సరం నుండి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 22మంది తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం చాలా బాధకరమన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాల కు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అటవీశాఖ ఉద్యోగులు,సిబ్బందికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. అటవీ సంపదను రక్షించేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా అటవీశాఖ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.కలప అక్రమరవాణాను కట్టడి చేయడానికి సాయుధ పోలీసు దళాల సహకారం తీసుకొని ముందుకువెళుతున్నట్లు చెప్పారు.అటవీ సంరక్షణ బలోపేతానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా 2,181 వాహనాలు సమకూర్చడం జరిగిందని గుర్తు చేశారు. అడవుల్లో గడ్డి భూములు, నీటి వనరులు అభివృద్ధి చేయడం ద్వారా పంటపొలాలు,పశు వులపై వన్యప్రాణుల దాడులను అరికట్టుతున్నట్లు తెలిపారు.క్రూరమృగాల దాడిలో బాధితులకు ఇచ్చే పరిహారాన్ని తమ ప్రభుత్వం పెంచింద న్నారు.క్రూరమృగాల దాడిలో మరణిస్తే గతంలో రూ.5 లక్షలు ఇస్తుండగా,ప్రస్తుతం దానిని రూ.10 లక్షలు పెంచినట్లు వెల్లడించారు.

ప్రపంచంలోనే పచ్చదనం పెంపుదలలో తెలంగాణ ప్రభుత్వము చేపట్టిన "వనమహోత్సవం" మూడవ అతి పెద్ద మానవ ప్రయత్నమన్నారు. వనమహోత్సవం ద్వారా మన రాష్ట్రంలో 307.48 కోట్లకుపైగా మొక్కలను ఇప్పటికే నాటడం జరిగిందన్నారు. ప్రతి గ్రామ పంచాయితీలో మొక్కల పెంపక కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణ వనమహోత్సవం -2025 పథకంలో భాగంగా గ్రామ పంచాయతీలలో 12,707 నర్సరీలు, మున్సిపాలిటీలలో 600 నర్సరీలతో కలపి మొత్తం 14,355 నర్సరీలను ఏర్పాటు చేశామ న్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించడాని కి,క్షీణించిన అడవులలో అటవీ పునరుద్ధరణ పనులను అన్నీ జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. పీడీ యాక్టుకు తగిన సవరణలు చేసి ఫారెస్టు అధికారులపై దాడి చేసే నేరస్తులపై కఠినమైన శిక్షలు పడేలా చేయడానికి తగు చర్యలు తీసుకుంటారన్నారు. పంచాయతీ చట్టం పురపాలక చట్టం ద్వారా గ్రామాలు మున్సి పాలిటీల్లో నాటిన మొక్కలను సంరంక్షించడానికి స్పష్టమైన ఆదేశాలను ఇచ్చామన్నారు.అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ...విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ స్మగ్లర్లను ఎదుర్కొంటూ అడవులను కాపాడుతున్న అటవీ అధికారులు కృషి అభినందనీయమన్నారు. ఎటువంటి సౌకర్యాలు లేనిచోట,దట్టమైన అడవుల్లో వారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అడవులను కాపాడుతున్నారన్నారని,వీధి నిర్వాహణలో అమ లులైన అటవీ అధికారులు సిబ్బంది త్యాగాలను గౌరవించాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అడవులను కాపాడేం దుకు అధికారులు చేస్తున్న కృషి ఎంతో గొప్పద న్నారు. ప్రతినిత్యం ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుతూ మనం జీవించేలా భవిష్యత్ తరాలకు జీవం పోసేలా చేస్తున్న అటవీ అధికారుల సేవలు అభినందనీయమన్నారు. ప్రకృతిని కాపాడటం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను గౌరవిం చడం అందరి బాధ్యత అని గుర్తుచేసారు.రాష్ట్ర అటవీ, పర్యావరణం,సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ మాట్లాడుతూ అడవులను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.వాటిని కాపాడటమే అమరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో 24 శాతం ఉన్నఅడవులను 33 శాతం పెంచే విధంగా కృషి



జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర ప్రధాన అటవీ సంరక్షణ అధికారిణి డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ...నిరంతరం వన్య సంపద,వన్య ప్రాణుల సంరక్షణ కోసం అటవీ సిబ్బది అధికారులు పోరాడుతున్నారన్నారు. అడవుల పరిరక్షణ కోసం బయట ప్రపంచానికి దూరంగా సరైన సదుపాయాలు కూడా లేని చోట తమ సిబ్బంది పనిచేస్తున్నారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు వన్య సంపద రక్షణ కోసం చనిపోయిన 22 మంది అమరులను స్మరించుకో వడం మన బాధ్యతని తెలిపారు.అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎస్,డిజిపిలు భాగస్వామ్యం అవడం అటవీ అధికారులకు వారు ఇచ్చే గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఆకార్యక్రమంలో చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ఎలుసింగ్ మేరు,పిసిపిఎఫ్ జౌహరి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,సౌత్ జోన్ డిసిపి స్నేహామెహరా అడిషనల్ పిసిపిఎఫ్,లు సి.శరవనణ్ ప్రియాంకవర్గీస్,జూపార్కుల డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్.హిరెమత్,క్యూరేటర్ జె.వసంత, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్,లు యన్.క్షితిజ,డాక్టర్ జి. రామలింగం,జిహెచ్‌ఎంసి అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ వివిఎల్. సుభద్రాదేవి జూపార్క్ డిప్యూటీ డైరెక్టర్ (వెట్) డా.ఎం.ఎ. హకీమ్,డిప్యూటీ క్యురేటర్ మల్ దొడ్డి బర్నోబా అసిస్టెంట్ డైరెక్టర్ (వెట్) శ్రీనివాస్, మాజీ క్యూరేటర్,లు ఎ.శంకరణ్,రాజశేఖర్,మాజీ డిప్యూటీ క్యూరేటర్ ఎ.నాగమణి,అసిస్టెంట్ క్యూరే టర్లు నాజియా తబుసుమ్,ఎన్.లక్ష్మణ్, డిఆర్ఓలు మాదవీలత,కరుణాకర్,ఎఫ్ఎస్ఓలు వెంకట్ రావు,మంజుల,పిఆర్ఓ హనీఫ్ ఉల్లా, జడ్ఈఓ దీపక్,జూపరిపాలన విభాగం అధికారులు ఖుద్దుస్,పిఎస్ ఎన్.శ్రీనివాస్ లీయాకత్ హుస్సేన్ జూసార్జెంట్ ఎంఎ.రహీమ్ తదితరులు పాల్గొన్నారు

## బిసి శంఖారావాన్ని విజయవంతం చేద్దాం..

**పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్.**

**కామారెడ్డి,సెప్టెంబర్11( సూర్యరేఖ)**ఈనెల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బీసీ శంఖారావాన్ని కాంగ్రెస్ పార్టీ మహిళలందరూ పెద్ద మొత్తంలో వచ్చి విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ పిలుపునిచ్చారు.టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు,ల ఆదేశాల మేరకు గురువారం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జ్ఞానేశ్వరి రవిప్రసాద్ గంగపుత్ర అధ్యక్షతన జిల్లా మహిళా కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా ప్రధాన కార్యదర్శి నాయిని సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.జిల్లాలోని డిసిసి అధ్యక్షులు మండల అధ్యక్షులు అందరూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు సపోర్ట్ చేయాలని మహిళా కమిటీ పేర్లు ఇవ్వాలని ఆమె కోరారు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జిల్లాలోని అన్ని స్థానాలను ప్రవేశం చేసుకోవాలని ఆమె మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో మహిళా నేతలు స్వప్న,ఫరీదా జమున తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ మెజీషియన్ అవార్డు గ్రహీత డాక్టర్ బండి శంకర్ కి ఘన సన్మానం..



**బెల్లంపల్లి,సెప్టెంబర్11(సూర్య రేఖ)** హైదరాబాద్ లో జాతీయ పురస్కార అవార్డు కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు గంగారంనగర్ కు చెందిన ప్రతిభావంతుడు మెజీషియన్ డాక్టర్ బండి శంకర్ కు గౌరవనీయమైన అవార్డు లభించింది. ఈ గొప్ప విజయాన్ని13వ వార్డు మాజీ కౌన్సిలర్, ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ ప్రత్యేకంగా గుర్తించి,ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.బండి ప్రభాకర్ యాదవ్ డాక్టర్ బండి శంకర్ ప్రతిభ సేవలకు ఘన సన్మానం చేయడం ద్వారా మానవతా స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల గట్టయ్య,ఇంతియాజ్, నాగనవేణి,సురేష్ తదితర ప్రముఖులు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.స్థానిక ప్రజలు ఈ ఘనతపై గర్వపడుతున్నారు.


## రామాయంపేటలో రోడ్డు ప్రమాదం..

**డివైడర్ ను ఢీకొన్న ఎర్టికా కారు..**
**పెను ప్రమాదం తప్పింది..**




**రామాయంపేట,సెప్టెంబర్11 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట రోడ్డుపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెను ప్రమాదం తప్పింది.నిజామాబాద్ జిల్లా నుంచి మిరుదొడ్డి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి వెళు తున్న ఎర్టికా కారు భారీ వర్షంలో నీరు నిలవడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది.ఆ సమ యంలో కారులోని సేఫ్టీ బెలూన్లు తెరుచుకోవడంతో ప్రమాదం తప్పింది.కారులో ప్రయాణిస్తున్న ఏడుగురికి స్వల్ప గాయాలు కాగా,వారిని 108 అంబులెన్స్ సిబ్బంది రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారు నిజామాబాద్‌కు చెందినవారని పోలీసులు తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే రామాయంపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భ్రమణి ఫ్లెక్సీ షాప్,ని ప్రారంభించిన మేడ్చల్ జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్11(సూర్యరేఖ)**హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ -1లో యువజన కాంగ్రెస్ మెంబర్ నరేష్,కి సంబంధించిన భ్రమణి ఫ్లెక్స్ షాప్,ని మేడ్చల్,మల్కాజ్గిరి జిల్లా మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగులపై ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పథకాలపై మొగ్గు చూపాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుద్యోగులకు అవసరమైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు గన్నారం విజయ్ కుమార్,హబ్సిగూడ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రజ్జన,హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్ సాయికిరణ్,కలీం,వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండ లేకపోతే వర్షమే వర్షం,

**హైదరాబాద్ :** ఐఐటీ భువనేశ్వర్‌కు చెందిన స్కూల్ ఆఫ్ ఎర్త్, ఓషన్-క్లైమేట్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ సందీప్ పట్నాయక్ ఈ అంశంపై కీలక విషయాలు వెల్లడించారు. దేశంలో సంభవిస్తున్న విపత్తులకు వాతావరణ మార్పు.. ఒక కారణం మాత్రమేనని అన్నారు. నగరాల్లో సరైన ప్రణాళిక లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా పనిచేయకపోవడం, మితిమీరిన కాంక్రీట్ వాడకం వంటివి తీవ్ర పరిణామాలకు దారితీస్తున్నాయని వివరించారు. వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశం లేక, నగరాలు తేలికగా ముంపునకు గురవుతున్నాయని ఆయన తెలిపారు. రుతుపవనాల కాలంలో ఈ ఏడాది దేశవ్యాప్తంగా వర్షపాతంలో నాటకీయమైన మార్పులు కనిపించాయని పట్నాయక్ పేర్కొన్నారు. పాశ్చాత్య అవాంతరాల కారణంగా జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఉత్తరాఖండ్, బీహార్ రాష్ట్రాల్లో భారీ వరదలకు ఏకంగా గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయి వందల మంది గల్లంతయ్యారు. దీనికి పూర్తి విరుద్ధంగా, గంగా మైదాన ప్రాంతాలు జూన్‌లో ఒక్క వానచినుకు పడక ఎండిపోయాయి. మధ్య భారతదేశం మాత్రం భారీ వర్షాలతో తడిసిముద్దయింది. హిమాలయ ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా నీరు ఎక్కువగా ఆవిరై, వాతావరణంలో తేమ పెరుగుతోందని పట్నాయక్ వివరించారు. దీనివల్ల మేఘాలు దట్టంగా మారి, బరువెక్కి కుండపోత వర్షాలుగా కురుస్తున్నాయని, ఇవే కొండచరియలు విరిగిపడటానికి కారణమవుతున్నాయని తెలిపారు. అంతేకాదు, బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడన వ్యవస్థ, రుతుపవనాలు కలిసి పర్వత ప్రాంతాల్లో గాలుల దిశను మార్చివేస్తున్నాయని, ఈ కారణంగానే కేరళలో కొండచరియలు విరిగిపడి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆయన విశ్లేషించారు.



# ఆడియన్స్ పిచ్చోళ్లా.. ఇంత సపోర్ట్ చేస్తారా?: యంగ్ హీరో

ఈ మధ్యకాలంలో టాలీవుడ్ సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతున్నాయి. భారీ అంచనాలతో వచ్చిన స్టార్ హీరోల సినిమాలు సైతం సరిగ్గా ఆడడం లేదు. ఇలాంటి సమయంలో తక్కువ బడ్జెట్ వచ్చిన చిన్న సినిమా 'లిటిల్ హార్ట్స్' భారీ విజయం సాధించింది. మౌళి తనూజ్, శివానీ నాగరం జంటగా నటించిన ఈ చిత్రం రిలీజైన తొలిరోజే(సెప్టెంబర్ 5) హిట్ టాక్ తెచ్చుకొని.. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం సక్సెస్ మీట్‌ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హీరో మౌళి మాట్లాడుతూ ఈ సినిమా ఇంత పెద్ద విజయం సాధిస్తుందని ఊహించలేదని అన్నారు. 'ఆడియన్స్.. పిచ్చోళ్లా మీరు. ఒక మంచి సినిమా వస్తే ఇంత సపోర్ట్ చేస్తారా. మేము అస్సలు ఊహించలేదు. మంచి సినిమా చేశామని తెలుసు. తొలి వారం కొంతమంది చూస్తారు. మౌత్ టాక్‌తో రెండో వారం నడుస్తుందేమో అనుకున్నాం. అలా అనుకొనే గట్టిగా ప్రమోషన్స్ చేశాం. అయినా కూడా ప్రేక్షకులు థియేటర్స్‌కి వస్తారా రారా అనుకున్నాం. కానీ ప్రీమియర్స్, ఫస్ట్ రోజు..థియేటర్స్ అన్ని నిండిపోయాయి. ఫస్ట్‌డే రూ.2.5 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. ఇది మా సినిమా బడ్జెట్ కంటే చాలా ఎక్కువ. పిచ్చోళ్లం అయిపోయాం. మమ్మల్ని నమ్మి సినిమాకు వచ్చిన ఆడియన్స్‌కి థ్యాంక్స్. ఈ వారం ఎన్నిసార్లు ఏడ్చానో నాకే తెలియదు. ఇంత ప్రేమ ఎందుకు చూపిస్తునారనో నాకే అర్థం కాలేదు. ఎవరైనా సినిమా బాగోలేదని కామెంట్ పెడితే.. వాళ్లను తిడుతూ రిప్లై ఇస్తున్నారు. రవితేజ, నాని మొదలు ఇండస్ట్రీ పెద్దలంతా మా సినిమాను మెచ్చుకుంటూ ట్వీట్స్ చేశారు. చాలా సంతోషంగా ఉంది. ఇలానే కష్టపడి మంచి సినిమాలు తీస్తానని అందరికి మాట ఇస్తున్నా' అన్నారు. సాయి మార్తాండ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సింజిత్ యెర్రమల్లి సంగీతం అందించారు. 2009-2020 మధ్యకాలంలో జరిగే టీనేజ్ లవ్‌స్టోరీ ఇది. సినిమా ప్రారంభం నుంచి ముగింపు వరకు ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతుంది. యువత బాగా ఎంజాయ్ చేస్తున్నారు.

# 'సిద్ధు జొన్నలగడ్డ' కొత్త సినిమా.. రొమాంటిక్ టీజర్ చూశారా?



'తెలుసు కదా' సినిమా నుంచి క్లాసిక్ టీజర్ విడుదలైంది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా చిత్రంలో హీరోయిన్‌గా రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి నటిస్తున్నారు. స్టైలిస్ట్ నీరజ కోన దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా అక్టోబరు 17న విడుదల కానుంది. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' వంటి హిట్ చిత్రాల తర్వాత ఆయన నటించిన మూవీ జాక్ నిరుత్సాహపరిచింది. దీంతో 'తెలుసు కదా' మూవీపైనే ఆయన ఆశలు పెట్టుకున్నారు. ఇందులో వైవా హర్ష కీలక పాత్రలో నటించారు. తమన్ సంగీతం అందించారు.



# ఈ సినిమా దెబ్బకు బాక్సాఫీస్ షేక్ మామ.. 30 కోట్లు పెడితే 115 కోట్ల కలెక్షన్స్..

దాదాపు ఏడాది క్రితం విడుదలై థియేటర్లలో సునామీ సృష్టించింది. తక్కువ సమయంలో రికార్డులతో సత్తా చాటింది. కేవలం 30 కోట్లతో నిర్మించిన ఈ మూవీ పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.115 కోట్లకు పైగా వసూల్లు రాబట్టింది. యానిమల్, లక్ష్యన్ కిల్ వంటి హై-బడ్జెట్ యాక్షన్ చిత్రాలు ఆధిపత్యం చెలాయించే సినిమాటిక్ ల్యాండ్‌స్కేప్‌లో, నిరాడంబరమైన బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం ఆశ్చర్యకరమైన విజయాన్ని సాధించింది. ఇది సంవత్సరంలో అత్యంత హింసాత్మక చిత్రంగా నిలిచింది. ఆ సినిమా పేరు మార్కో. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించారు. డిసెంబర్ 2024లో తెలుగు, హిందీ, తమిళ భాషలలో విడుదలైన మార్కోను రూ. 30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. తక్కువ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 115 కోట్లకు పైగా వసూలు చేసి, భారతీయ బాక్సాఫీస్ నుండి రూ. 60.27 కోట్లు వసూలు చేసింది. మార్కో విజయంతో చిత్రనిర్మాతలు సీక్వెల్ 'మార్కో 2' చిత్రాన్ని రూపొందించాలని నిర్ణయించుకున్నారు. ది మలయాళ సినిమా పరిశ్రమలో సంచలన విజయం సాధించిన సినిమా.

# బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ 'రంగీలా' రీ-రిలీజ్.. ప్రకటించిన రామ్ గోపాల్ వర్మ




బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ సినిమాలలో ఒకటైన 'రంగీలా' సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించాడు ఆ చిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. ఈ సినిమా విడుదలై సెప్టెంబర్ 08 నాటికి 30 ఏళు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ 'అల్ట్రా మీడియా' ఈ సినిమాను త్వరలోనే 4కే వెర్షన్‌లో రీ రిలీజ్ చేయబోతుందని వర్మ సోషల్ మీడియా వేదికగా తెలిపాడు. 'రంగీలా' సినిమా 1995లో విడుదలై బాక్సాఫీస్ వద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో ఆమిర్ ఖాన్, ఊర్మిళ మాతోండ్కర్, జాకీ ష్రాఫ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాతోనే ఏ.ఆర్. రెహమాన్ బాలీవుడ్‌కి సంగీత దర్శకుడిగా పరిచయమయ్యారు. ఈ చిత్రానికి ఆయన అందించిన పాటలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. అయితే ఈ సినిమా మళ్లీ థియేటర్లలో ఎప్పుడు విడుదలవుతుందనేది ఇంకా స్పష్టంగా తెలియదు, కానీ అక్టోబరులో రీ-రిలీజ్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



# 'కిష్కింధపురి' లాంటి హారర్ సినిమా ఇప్పటివరకూ రాలేదు

**హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్**

భైరవం తర్వాత హీరో బెల్లం కొండ సాయి శ్రీనివాస్ నటించిన సినిమా కిష్కింధ పురి. అనుపమా పరమేశ్వర్ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. 'నేను ఆడియన్స్ కి నచ్చే సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. ఆ క్రమంలో చాలా వరకూ మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్స్ వచ్చాయి. అయితే నాకు పర్సనల్ గా ఇలాంటి డిఫరెంట్ సినిమాలు చాలా ఇష్టం. డైరెక్టర్ కౌశిక్ కలిసినప్పుడు కూడా మేము ఇదే మాట్లాడుకున్నాం. అప్పుడు కిష్కింధపురి కథ చెప్పారు. చాలా నచ్చింది. నిజంగా నాకు బాగా ఇష్టమైన జానర్ ఇది. ఆడియన్స్ కి చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఉంటుందని చేసాం. నిన్న ఫస్ట్ టైం థియేటర్స్ లో చూసాం. సినిమా అదిరిపోయింది. ముఖ్యంగా సౌండ్. సలార్ యానిమల్ కాంతారా సినిమాలకు పనిచేసిన సౌండ్ డిజైనర్ రాధాకృష్ణ గారు సౌండ్ ని అద్భుతంగా డిజైన్ చేశారు. మైండ్ బ్లోయింగ్ గా ఉంది. ఈ సినిమాకి అద్భుతమైన సౌండ్ డిజైన్ చేసే స్పేస్ ఉంది. హారర్ మిస్టరీ ఉన్న ఒక కొత్త జానర్ ఇది. టెక్నికల్ అద్భుతంగా ప్రజెంట్ చేశాం. థ్రిల్లర్ జానర్ లో చేసిన రాక్షసుడుకి చాలా మంచి అప్లోజ్ వచ్చింది. మహిళ ప్రేక్షకుల నుంచి కూడా సినిమాకి గొప్ప ఆదరణ లభించింది. చాలా రోజుల తర్వాత కిష్కింధపురి తో ఒక స్ట్రైట్ ఫిల్మ్ చేసే అవకాశం దొరికింది. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాము. ఖచ్చితంగా కిష్కింధపురి' ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ థ్రిల్, సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది' 'దర్శకుడు కౌశిక్ కు మంచి కథ రెడీ చేసుకున్నాడు. అయితే ఇలాంటి జోనర్స్ సినిమాలకి బడ్జెట్ లిమిటేషన్స్ ఉంటాయి. కానీ సాహు గారు ఆడియన్స్ కి ద బెస్ట్ ఇవ్వాలని టెక్నికల్ గా గ్రాఫిక్స్ పరంగా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు. సినిమాకి కావాల్సిన ప్రతిదీ ఇచ్చారు. ఈ సినిమా చేయడం చాలా ప్రౌడ్ గా ఉంది. సినిమాని ఇలా కూడా తీయొచ్చా అనిపించేలా చేసిన సినిమా ఇది. ఈ సినిమా కథలోనే యాక్షన్ ఉంది. మొత్తం ఆర్గానిక్ గా చేసిన సినిమా ఇది. విజువల్ ఎఫెక్ట్స్ సౌండ్ పరంగా ఆడియన్స్ చాలా థ్రిల్ అవుతారు. హారర్ సినిమాలో ఇంత కథ ఉన్న సినిమా నేను ఎప్పుడో చూడలేదు. హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా ఇది. ఆడియన్స్ కి సీట్ ఎడ్జ్ ఎక్స్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇక అనుపమ పెర్ఫార్మెన్స్ కొత్తగా వుంటుంది. నిజానికి అలాంటి క్యారెక్టర్ చేయడం చాలా టఫ్. నాకు హారర్ సినిమాలంటే ఇష్టం. మా ప్రొడక్షన్ లో చేసిన కాంచన లాంటి సినిమాలు చాలా ఎంజాయ్ చేశాను. టీనేజ్ లో ఉన్నప్పుడు కూడా హారర్ సినిమాలంటే ఇష్టం. ఈ సినిమాని టీనేజ్ ఆడియన్స్ కూడా చాలా ఎంజాయ్ చేస్తారు. హారర్ కారణంగా సినిమాకి ఏ సర్టిఫికేట్ వచ్చింది. ఇంత సీరియస్ హారర్ సినిమా చూసి చాలా కాలం అయిందని సెన్సార్ సభ్యులు చెప్పడం ఆనందాన్నిచ్చింది. ఇలాంటి సినిమాలు అందరూ కలిసి ప్యాక్డ్ థియేటర్లో చూస్తున్నప్పుడు ఆ ఎక్స్పీరియన్స్ వేరే లెవెల్ లో ఉంటుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,